కుంభమేళాలో 10 కోట్లకు పైగా
భక్తుల పుణ్యస్నానాలు
- నేడు.. మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడి
- మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల భక్తుల పుణ్యస్నాలు

2

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శుక్రవారం 24 జనవరి 2025 సంపుటి : 17 సంచిక : 267 పేజీలు : 12 వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

రాహుల్ గాంధీకి అస్వస్థత
- నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్న రాహుల్
- వైద్యుల సూచన మేరకు ప్రచారాన్ని రద్దు చేసుకున్నారన్న ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్


2

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## దావోస్‌లో తెలంగాణ
# ధమాకా

పెట్టుబడుల సాధనలో రేవంత్ సర్కార్ రికార్డ్..!
దావోస్‌లో పెట్టుబడులను ఆకర్షించడంలో సూపర్ సక్సెస్



- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్.. పెట్టుబడులకి ఉన్న అవకాశాలను వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకట్టుకుంది
- తెలంగాణతో అమెజాన్ భారీ ఒప్పందం
- రూ.60,000 కోట్ల పెట్టుబడులతో అతిపెద్ద డేటా సెంటర్!
- హైదరాబాద్‌ను దేశంలోనే డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ డేటా సెంటర్లు ఆధునిక అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి

ప్రజా జ్యోతి దావోస్/సింగపూర్

పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్న సీఎం రేవంత్ బృందం.. అనుకున్న దానికంటే ఎక్కువగా పెట్టుబడులను ఆకర్షించింది. తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు తీసుకురావడంలో సీఎం రేవంత్ టీమ్ సక్సెస్ అయ్యింది. ఈ సదస్సులో ఏకంగా లక్షా 78 వేల 950 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు సాధించింది. కొత్త ఒప్పందాలతో 49 వేల 500మందికి ఉద్యోగాలు రానున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పెట్టుబడుల సాధనలో ఇదే అతి పెద్ద రికార్డు. ఈ సదస్సులో పదికిపైగా సంస్థలతో - మిగతా2లో



## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే

- సీఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ
- బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంత కాలయాపన చేస్తారని ప్రశ్న

ప్రజా జ్యోతి హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంత కాలం తాత్సారం చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే కులగణన పూర్తి చేసి రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది - మిగతా2లో

## జీహెచ్ఎంసీ
# విస్తరణ?




- ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు
- జీహెచ్ఎంసీ విస్తరణకు ప్రత్యేక కమిటీ
- సమస్యలు లేకుండా వీటి విలీనమే లక్ష్యం
- విలీనంతో 2 వేల చదరపు కిలోమీటర్లు
- స్థానిక సంస్థల విలీనం, జీహెచ్ఎంసీ విభజన తర్వాత ఎన్నికలు?

12

12



## రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ జగడం

- తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయతీపై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం
- తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది
- కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది.
- 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.

## హెచ్ఎండీఏ
## మహాప్రణాళిక 2050

- హైదరాబాద్ దశ మార్చనున్న ఆ మూడే అత్యంత కీలకం
- త్వరలో హైదరాబాద్ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్–2050
- ముసాయిదా విడుదలకు చర్యలు మొదలు
- ముమ్మర కసరత్తు చేస్తున్న హెచ్ఎండీఏ



ప్రజా జ్యోతి హైదరాబాద్

వచ్చే 25ఏళ్లు హైదరాబాద్ మహానగర అవసరాలను దృష్టిలో ఉంచుకొని బృహత్తల ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)–2025కు హెచ్ఎండీఏ ముమ్మర కసరత్తు చేస్తోంది. 3–4 నెలల్లో ముసాయిదా విడుదలకు సన్నహాలు చేస్తోంది. అనంతరం ఆయా జిల్లాల మండల స్థాయిల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించనున్నారు. ఈ ప్రక్రియ దాదాపు మూడు నెలల పాటు జరిగే అవకాశముంది. ముసాయిదా మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు, చేర్పుల పరిశీలించిన తర్వాత పూర్తి మాస్టర్‌ప్లాన్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఈ సంవత్సరం చివరి నుంచి కొత్త మాస్టర్ ప్లాన్ అమల్లోకి వచ్చే అవకాశముందని హెచ్ఎండీఏ అధికారి తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఐదు మాస్టర్‌ప్లాన్‌లు అమల్లో ఉన్నాయి. పాత బల్దియా, జీహెచ్ఎంసీ, ఎయిర్‌పోర్టు అథారిటీ, సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ, విస్తరిత ప్రాంతాల అభివృద్ధి ప్లాన్ –2023 ఉన్నాయి. కొన్నిసార్లు ఒక ప్రాంతం రెండు మాస్టర్ - మిగతా2లో

## జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10 లక్షలకు పైగా దరఖాస్తులు

- 10.71 లక్షల దరఖాస్తులు వచ్చాయన్న గృహనిర్మాణ శాఖ అధికారులు
- 7.50 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్లు వెల్లడి
- వారం రోజుల్లో మిగిలిన దరఖాస్తులను పరిశీలిస్తామన్న అధికారులు

2

## మంచి చేయాలని చూస్తుంటే
# అడ్డుకుంటున్నారు



- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారు
- దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారు

ప్రజా జ్యోతియాదాద్రి

తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదు కునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు - మిగతా2లో

## కౌన్ బనేగా
# బీజేపీ చీఫ్?

- ఆ ముగ్గురిలో ఎవరు?
- క్లైమాక్స్‌కి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక
- షార్ట్‌లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం.
- హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు
- రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్‌గా చెబుతున్నారు



ప్రజా జ్యోతి హైదరాబాద్

తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక క్లైమాక్స్‌కి చేరుకుంది. ఈ నెలాఖరుకే రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి వస్తారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడంతో.. కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్ అంటూ కాషాయ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.. అయితే.. ఇదే కొశ్చన్‌పై గతకొన్ని రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్. అయితే - మిగతా2లో




## గ్రామసభలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- ఇందిరమ్మ ఇళ్లు లిస్టులో పేరు రాలేదని యత్నం
- ఆసుపత్రికి తరలించిన స్థానికులు
- అంతా ప్లాన్ ప్రకారమేనా!

ప్రజా జ్యోతి హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్లు లిస్టులో తమ పేరు రాకపోవడంతో మనస్తాపానికి చెందిన వ్యక్తి గ్రామసభలోనే ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం - మిగతా2లో

# దావోస్‌లో తెలంగాణ ధమాకా

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గత ఏడాదితో పోలిస్తే మూడింతలు మించి పెట్టుబడులు ఆకర్షించింది రేవంత్ సర్కార్. దావోస్ పర్యటనలో అమెజాన్‌తో భారీ ఒప్పందం కుదుర్చుకుంది రేవంత్ సర్కార్. హైదరాబాద్‌లో ఏకంగా 60,000వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది. డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకేతో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ భారీ విస్తరణ దిశగా నిర్ణయం తీసుకుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లోఅదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించేందుకు ఇన్ఫోసిస్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ 750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం సాగుతుంది. టిల్మాన్ గ్లోబల్ హెల్డింగ్స్‌తో రూ.15 వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి ఎంవోయూ కుదుర్చుకుంది. పెట్టుబడుల సాధనలో దూసుకుపోతోంది తెలంగాణ రాష్ట్రం. దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వరద పారుతోంది. దావోస్, సింగపూర్ డీల్స్‌తో సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం దావోస్ వేదికపై మరో భారీ విజయాన్ని నమోదు చేసింది. ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో భాగంగా, అమెజాన్ వెబ్ సర్వీసెస్ కంపెనీతో రూ.60,000 కోట్ల పెట్టుబడి ఒప్పందం కుదిరింది. ఈ పెట్టుబడితో హైదరాబాద్‌ను దేశంలోనే డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకుంది.

దావోస్‌లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకెతో సమావేశమయ్యారు. ఈ చర్చల అనంతరం, భారీ పెట్టుబడుల ప్రణాళికను ప్రకటించారు. అమెజాన్ ఇప్పటికే 2030 నాటికి తెలంగాణలో 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో మూడు డేటా సెంటర్లను అభివృద్ధి చేసిన ఈ సంస్థ, అవి విజయవంతంగా నిర్వహణలో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ప్రకటించిన రూ.60,000 కోట్ల పెట్టుబడి



ప్రణాళిక డేటా సెంటర్ల విస్తరణలో మరింత ముందడుగు వేయనుంది.

ఈ డేటా సెంటర్లు ఆధునిక అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దేశీయ, అంతర్జాతీయ సంస్థలకు ఈ సదుపాయాలు అవసరాలను తీర్చడంలో మద్దతు అందిస్తాయి. అమెజాన్ విస్తరణకు అవసరమైన భూమిని కేటాయించాలని సంస్థ ప్రభుత్వం ముందుపెట్టగా, తెలంగాణ ప్రభుత్వం దీనికి తక్షణమే అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అమెజాన్ వంటి దిగ్గజ కంపెనీలు ఇలాంటి భారీ పెట్టుబడులకు ముందుకు రావడం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలకు నిదర్శనం. ఈ ఒప్పందం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలుకొలుపుగా మారనుంది" అని తెలిపారు.

ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రస్తుతం డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా మారుతోంది. ఈ ఒప్పందం తెలంగాణ ఐటీ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనుంది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అందిస్తున్న మద్దతు, సమర్థవంతమైన పాలన విధానాలు రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపే దిశగా ముందుకు తీసుకెళు_న్నాయి.

సన్ పెట్రోకెమికల్స్, కంట్రోల ఎస్, జేఎస్‌డబ్ల్యూ కంపెనీలు రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో 45,500 కోట్లు, కంట్రోల్ ఎస్ కంపెనీ 10వేల కోట్లు, జేఎస్?డబ్ల్యూ కంపెనీ రాష్ట్రంలో 800 కోట్లు, స్కై రూట్ కంపెనీ 500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. వీటితో పాటు హెచ్‌సీఎల్, యూనీలివర్, విప్రో కంపెనీల విస్తరణ ఒప్పందాలతో భారీగా ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 16 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్ లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో 47,550 మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

## రాహుల్ గాంధీకి అస్వస్థత

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. రేపు షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది. మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది. పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది. కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు వచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.

## మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారు

-మొదటిపేజీ తరువాయి

రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.

**ఎందుకు చేయలేదు..**

అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.

**మంత్రుల జోక్యం ఉండదు..**

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదని, న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరిగేలా సాఫ్‌వేర్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.2 లక్షలకు పైగా ఇంకా రుణమాఫీ కాని రైతులకు మార్చి నెలలో షెడ్యూల్ పెట్టి రుణమాఫీ చేస్తామని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని, ముందు సమస్యలను అధికారులు, తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతంటూ మంత్రి పొన్నం చెప్పారు.

## జీహెచ్‌ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10 లక్షలకు పైగా దరఖాస్తులు

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో 10 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 10.71 లక్షల దరఖాస్తులు వచ్చాయని గృహనిర్మాణ శాఖ అధికారులు తెలిపారు. ఈరోజు వరకు 7.50 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, వారం రోజుల్లో మిగిలిన దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని వెల్లడించారు. సర్వే పూర్తయ్యాక జీహెచ్‌ఎంసీలో వార్డు సభలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. 2,249 మంది సిబ్బంది దరఖాస్తుల పరిశీలనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సర్వే సిబ్బంది వివరాలను వెబ్ సైట్‌లో చూడవచ్చని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు వార్డు సభల్లో కొత్తగా దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ లెక్కన జీహెచ్‌ఎంసీలో 24 నియోజకవర్గాలకు 84 వేల ఇళ్లు వస్తాయని తెలిపారు.

## కౌన్ బనేగా బీజేపీ చీఫ్?

-మొదటిపేజీ తరువాయి

టీబీజేపీ అధ్యక్షుడి ఎన్నిక ఆల్ మోస్ట్ క్లైమాక్స్‌కి చేరుకుంది. షార్ట్‌లిస్ట్ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ముగ్గురు నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. షార్ట్‌లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం..ఈ సారి తనకు ఛాన్స్ ఇవ్వాలంటూ బీజేపీ పెద్దల్ని కలిశారు రామచంద్రరావు.. పార్టీలో మొదట్నుంచి ఉండడం, ఆర్‌ఎస్‌ఎస్ మద్దతుతో.. అధ్యక్ష పదవి కోసం రామచంద్రరావు ప్రయత్నాలు చేస్తున్నారు. సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్ సహా ముఖ్యనేతలతో.. ఇప్పటికే అధ్యక్ష పదవి ఆశిస్తున్న నాయకులు సమావేశమయ్యారు.. అయితే.. హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు. రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్ గా చెబుతున్నారు.. అయితే.. ముగ్గురిలో రేసులో ఈటల రాజేందర్ ముందున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో బీసీ నినాదం వినిపించేందుకు ఈటల ఆప్షన్ అని.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఈటలకు ప్లస్ పాయింట్ అవుతుందని చెబతున్నారు. అయితే.. షార్ట్ లిస్ట్ లో ఉన్న పేర్లను పరిశీలించిన తర్వాత త్వరలోనే కొత్త అధ్యక్షుడిని మోదీ, అమిత్ షా ఫైనల్ చేయనున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి ప్లేస్‌లో గతకొన్ని రోజులుగా చాలా పేర్లే వినిపించాయి. ఈటలతో పాటు ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు పేర్లు తెరపైకి వచ్చాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఉంటారనే ప్రచారం కూడా జరిగింది. ఐతే అన్నీ తోసిపుచ్చుతూ.. ఇప్పుడు 3 పేర్లను షార్ట్‌లిస్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఈటల, డీకే అరుణ, రామచంద్రరావు.. ఈ ముగ్గురిలో ఒకరు అధ్యక్ష బాధ్యతలు చేపట్టే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి..తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్ష పదవిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉండాలన్న నిబంధనేది లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను రాష్ట్ర నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారని, వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తర్వాత ప్రెసిడెంట్ ఎవరో తెలిసిపోయిందని, బీఆర్ఎస్ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని, బీజేపీలో వచ్చే అధ్యక్షుడు ఎవరో ఎవరూ చెప్పలేరని కిషన్ రెడ్డి అన్నారు. కొత్త సభ్యత్వాలు,పోలింగ్ బూత్ కమిటీలు,మండల కమిటీలు పూర్తయ్యాయని జిల్లా కమిటీల ఎన్నిక ప్రక్రియ నడుస్తోందని తెలిపారు. 600 మండల కమిటీలు పూర్తి చేస్తే..అందులో 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చామని తెలిపారు.పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని అన్నారు. తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదని, బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎక్కడా చెప్పలేదని, రాష్ట్ర ఆదాయ వనరులను చూసుకుని ఎన్నికల హామీలు ఇ?వవాలని ఆయన అన్నారు.

## గ్రామసభలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

-మొదటిపేజీ తరువాయి

కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. అక్కడకు కొత్తూరు గ్రామానికి చెందిన నాగేశ్వర రావు గ్రామసభకు హాజరయ్యారు. అయితే ఇందిరమ్మ పథకంలో లబ్ధిదారులు పేర్లు చెక్ చేయగా నాగేశ్వర రావు కుటుంబానికి రాలేదు. దీనిపై అక్కడ ఉన్న అధికారులను అడగ్గా అతని భార్య శాంతి అంగన్వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే వారికి 5 ఎకరాల భూమి ఉంది. అందువల్ల వారి దరఖాస్తును పక్కన పెట్టినట్లు తహశీల్దారు తెలిపారు. జాబితాలో తన పేరు లేదన్న విషయం అతనికే ముందే తెలుసు. దీనిని గ్రామసభలో అడగాలని, లేకపోతే అక్కడే ఆత్మహత్యకు పాల్పడాలని, ముందే ప్లాన్‌గా తన వెంట పురుగుల ముందు తెచ్చుకున్నాడు. ప్లాన్ ప్రకారం తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అంతే అక్కడున్నవారు ఒక్కసారిగా షాకైయ్యారు. వెంటనే అతన్ని ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మళ్లీ దరఖాస్తు సమర్పిస్తే పరిశీలించి తప్పకుండా లబ్ధి చేకూర్చుతామని అధికారులు తెలిపారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

గడిచినా ఇంకా అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ మేరకు గురువారం నాడు ఎమ్మెల్సీ కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి 2024-25 బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేసి తొలి ఏడాదే కామారెడ్డి డిక్లరేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఉల్లంఘించారని విమర్శించారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బీసీ వర్గాల్లో ఏ మాత్రం విశ్వాసం లేదని, ఈ వైఖరితో రాష్ట్రంలో బీసీలంతా తీరని అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు.



**డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన..**

"కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రధాన హామీ అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం. "కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీలకు రిజర్వేషన్ల పెంపు" అని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్పష్టంగా పేర్కొని ఉంది. 6 నెలలు గడిచాయి%ొ% ఏడాది గడిచింది.. అయినా కూడా రిజర్వేషన్ల పెంపునకు అతీగతీ లేదు. అశాస్త్రీయంగా బీసీ గణన నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన చేయడమే మీ ఆలోచనగా కనిపిస్తోంది." అని తెలిపారు.

**బీసీలంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు చులకన..?**

కులగణన పూర్తయ్యి కూడా చాలా కాలం అవుతుందని, కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం ఆ వివరాలను బహిర్గతం చేయలేదని ఎండగట్టారు. ఆ వివరాలను తక్షణమే బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని, డెడికేటెడ్ కమిషన్ నివేదిక సిద్ధమైనట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. " బీసీల అంశాల పట్ల మీ ప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యం వహిస్తోంది ? బీసీలంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు చులకన ? 6 నెలల్లోపే అమలు చేస్తామన్న హామీ 12 నెలలు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదు ? హామీని అమలు చేయడానికి ఇంకెంత కాలం పడుతుంది..?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.

**ప్రజా పాలన కాకుండా ప్రత్యేకాధికారుల పాలన..**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది పూర్తయ్యిందని, మండల, జిల్లా పరిషత్‌ల పదవీకాలం కూడా ముగిసిందని, ప్రస్తుతం గ్రామాల్లో ప్రజా పాలన కాకుండా ప్రత్యేకాధికారుల పాలన సాగుతోందని వివరించారు. కానీ మీ ప్రభుత్వానికి త్వరగా రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలన్న సోయిలేనట్లు అర్థమవుతోందని అనుమానం వ్యక్తం చేశారు.

**రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాల్సిందే..**

బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాల్సిందేనని తేల్చిచెప్పారు. కుంటిసాకులు చెప్పి ఇచ్చిన మాట కంటే తక్కువ రిజర్వేషన్లు కల్పిస్తే మాత్రం తెలంగాణ సమాజం మిమ్మల్ని సహించబోదని, బీసీల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మీ మెడలు వంచి హామీని అమలు చేయించుకుంటామని హెచ్చరించారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను తక్షణమే 42 శాతానికి పెంచడానికి చర్యలను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తి చేశారు.

**In the Court of Prl Junior Civil Judge at Adilabad (T.S)**
**O.S. No. 103 /2023**

Between:
Bank of Maharashtra ..Plaintiff
And
Kumra Chinnu & Others ... Defendants

To
Kumra Chinnu S/o Kumra Lanku, Age: 33 Yrs, Occ: Agriculture, R/o H. No. 6-157, Mathadiguda, Yapalguda, Mdl & Dist. Adilabad.

Whereas, the Plaintiff has instituted a suit for the recovery against you for Rs. 4,78,229/-.

You are here by required to appear to in this court on 04-02-2025 at 10-30 A.M in person or by pleader duly instructed able to answer all material question relating to the above proceeding.

Also take notice that in default of your appearance on the aforesaid day these issues will be settled and the petitioner hear and determined in your absence. You shall also bring with you or send by your pleader any document on which intend to rely in support of defence, you are required to file a written statement in the court.

Sd/-
**Bipin Kumar Patel**
**Advocate for the Plaintiff,**
**ADARSH Building,**
**N.H.No.7, Adilabad**
**Mobile: 09963934500**
**Dt:23-01-2025**

# ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి.








**నిర్మల్ అర్బన్ జనవరి 23 ( ప్రజాజ్యోతి ) :** ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగివుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహన చోదకులందరికీ కంటి చూపు అత్యంత కీలకమన్నారు. ఇటువంటి కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వాహనచోదకులందరికీ కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా దృష్టిలోపాలను గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సలను తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రెండు రోజులపాటు చేపట్టనున్న కంటి వైద్య శిబిరంలో భాగంగా వీలైనంత ఎక్కువ మంది వాహనచోదకులకు కంటి పరీక్షలను నిర్వహించాలన్నారు. అంతకుముందు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రవాణా శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. రోడ్డు ప్రమాదాల బారినపడి, ఇతర అనారోగ్య కారణాల వల్ల ఎంతోమంది సరైన సమయానికి రక్తం దొరకక మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలను చేపట్టడం ద్వారా 20 వరకు ప్రమాదకర ప్రాంతాలను ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. ప్రమాదకర డ్రైవింగ్, హెల్మెట్ లేని డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన పోశెట్టి అనే వృద్ధుని చేతిలో హెల్మెట్ ను గమనించిన కలెక్టర్ ఆయనను అభినందించారు. ప్రతి ఒక్కరు పోశెట్టిని ఆదర్శంగా తీసుకొని ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు ముర్తాజ అలీ, రానాశ్రీ, అక్షయ్, రజినీకాంత్ లు, డిఎంహెచ్ఓ రాజేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కుమార్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో గుర్తింపు పొందాలి.

## పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి.

## కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ అర్బన్ జనవరి 23 ( ప్రజాజ్యోతి ) :** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం స్థానిక సోఫినగర్ సమీపంలోని నిర్మల్ గ్రామీణం, సోన్ కేజీబీవీ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం తరగతి గదిలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మమేకమై వారికి అభ్యాసం, లక్ష్యాలు, సబ్జెక్ట్ ల వారీగా పాఠాలు బోధించి సూచనలు చేసారు. విద్యార్థులు తమ పాఠాలను సమర్థవంతంగా చదవడం, సమయ పాలన పాటించడం ముఖ్యమని సూచించారు. భవిష్యత్తు లక్ష్యాలు స్పష్టంగా నిర్ణయించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. పరీక్షల సమయంలో ఆందోళన లేకుండా విశ్వాసంతో ఉండాలని ప్రోత్సహించారు. గణితం ప్రశ్నలను అడిగి విద్యార్థులతో బోర్డు పై జవాబులను చేయించారు. సబ్జెక్ట్ ల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలనీ ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీల కోఆర్డినేటర్ సలోమి కరుణ, ప్రత్యేక అధికారులు సుజాత, లతాదేవి, తహసిల్దార్ రాజు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి ఒక్కరికి పరిహారం



**– మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్ కలెక్టరేట్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరి హారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరు గుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యా లయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పో యిన బాధితుల వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అ ధికారి శ్రీనివాస్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 168జి 884 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దీదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలి పారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న మినీ జాబ్‌మేళా

**– జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**నస్పూర్ కలెక్టరేట్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్ర ంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలోని ఉపాధి కల్ప న కార్యాలయంలో ఈ నెల 5వ తేదీ ఉదయం 10.30 గం! లకు నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పేటిఎం సంస్థలో మంచిర్యాల ప రిసర ప్రాంతాలలో పని చేసేందుకు 50 ఫీల్డ్ సేల్స్ ఎగి క్యూటివ్స్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, ఇందుకు గాను 18–85 సం?ల వయస్సు, ఎస్. ఎస్. సి./ఇంటర్ విద్యార్హత కలిగి ఉండి, స్మార్ట్ ఫోన్, బైక్ కలిగిన పురుష అబ ్యర్థులు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 701 8188805, 9110368501 నంబర్‌లలో సంప్రదిం చవ చ్చుని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మెరుగైన వసతులు కల్పించాలి.





**నిర్మల్ అర్బన్ జనవరి 23 ( ప్రజాజ్యోతి ):** బాసర ఆర్జికెటియు లో మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ బాసర ఆర్జికెటియు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, వర్సిటీలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్జికెటియులో జరు గుతున్న అన్ని అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, వర్సిటీ అభివృద్ధి, మరమ్మత్తుల పనులన్నీ పూర్తి చేయాలని తెలిపారు. వర్సిటీ ప్రాంగణంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగించి పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్సిటీలో విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులతో కమిటీలు ఏర్పాటు చేసి భోజన మెనూలో వారి సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్సిటీలో చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. ఇప్పుడు ఉన్న డిజిటల్ లైబ్రరీలకు అనుగుణంగా మరికొన్ని డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రంథాలయంలో సీటింగ్ సామర్థ్యాన్ని పెంచి, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారికి సౌకర్యంగా పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు సరిపడినన్ని సమకూర్చుకోవాలన్నారు. వర్సిటీ ప్రాంగణంలో మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలాన్నారు. దశల వారీగా విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తూ, సోలార్ విద్యుత్ వైపుకు మళ్లాలన్నారు. వర్సిటీ విద్యార్థులచే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో బాసర ఆర్జికెటియు కార్యాలయ పర్యవేక్షకులు ప్రొఫెసర్ రణధీర్, బైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, డిఆర్డిఓ విజయ లక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాతలు రియల్ హీరోలు


## .బీజేవైఎం ఆధ్వర్యంలో 101 మంది రక్తదానం



**బెల్లంపల్లి, జనవరి 23(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ వారి సహాయ సహకారాలతో సుభాష్ చంద్రబోస్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం తాండూర్ మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టి వెంకటకృష్ణ విశిష్ట అతిథులుగా తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాతలు నిజమైన రియల్ హీరోలని రక్తదానం మహాదానమని నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి – పరాక్రమ దివాస్ సందర్భంగా మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యువ నాయకులను అభినందించారు ఈ యొక్క రక్తదాన శిబిరంలో 101 మంది రక్తదాతలతో 101 యూనిట్ల రక్తం సేకరించినట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా క్యాంపు నిర్వాహకులు ఏముర్ల ప్రదీప్ మాట్లాడుతూ రక్తదానం చేసి విజయవంతం చేసిన తాండూర్ మండల యువతకు పెద్దలకు బజరంగ్దళ్ నాయకులకు ముఖ్యంగా సుమంగళి ఫంక్షన్ హాల్ ఇచ్చినందుకు హాల్ యజమాని డాక్టర్ శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తేలిపారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం తాండూరు మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రామగౌని మహిధర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుట్ల దుర్గచరణ్, బీజేవైఎం నాయకులు సతీష్, శంకర్, శ్రావణ్, విశ్వనాథ్, జనార్ధన్, పాల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ సురభి శరత్ కుమార్ కాసర్ల శ్రీనివాస్ లు తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సూపర్వైజర్ మాధవి సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి లక్ష ఉత్తరాలు





## ధర్మ సమాజ్ పార్టీ పోస్ట్ కార్డ్ ఉద్యమం

**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి, 23 జనవరి :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమంలో భాగంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆలోచన మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లక్ష ఉత్తరాల పోస్ట్ కార్డ్ ఉద్యమంలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, రాజా అధికార సాధన పోస్ట్ కార్డ్ ఉద్యమంలో భాగంగా సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉత్తరాలు పోస్ట్ చేస్తున్నట్లు తెలిపారు ధర్మ సమాజ్ పార్టీ, భారతదేశ సమస్తాన్ని ఆధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందరికీ తెలిసిన విషయమే అందుకని భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ అమలు దినం అయిన రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంధాన్ని, దాని రూప శిల్ప డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని ప్రతిరోజూ విద్య సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థనలా భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ గా చదివించేలాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ చేస్తూ లేకను రాస్తున్నామన్నారు త్వరగా జీవోను అమలు చేసేలా కృషి చేయాలని ఆశిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో, నాయకులు సర్కిల్ నరేష్, మరియు గ్రామ ప్రజలు రవి, కైలాస్, పోశెట్టి, నవీన్, రాజేశ్వర్, సురేష్, రాజు, నరసయ్య, శంకర్, సీతారాం, శ్రీకాంత్, పాల్గొన్నారు,

# జిల్లా ఎస్పీకు ఆహ్వానం.



**నిర్మల్ అర్బన్ జనవరి 23 ( ప్రజాజ్యోతి ):** వసంత పంచమి పర్వదిన సందర్భంగా గురువారం నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలకు బాసర అమ్మవారి ఆలయ వేద పండితులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ వసంత పంచమి కార్యక్రమానికి హాజరవుతారని విశ్వసనీయ సమాచారం.

# బాలుడి ఆచూకీ 12 గంటలలోపు గుర్తించిన నిర్మల్ పోలీస్.




**నిర్మల్ అర్బన్ జనవరి 23 ( ప్రజాజ్యోతి ) :** ప్రతి బుధవారం బైంసాలో నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి ఫిర్యాదులను నేరుగా స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఏర్పాటు చేసిన ఫిర్యాదు విభాగంలో కుబీర్ మండలానికి చెందిన 18 బాలుడు తప్పిపోయాడని తండ్రి ఫిర్యాదు చేయడంతో బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ కు ప్రత్యేక టీం ఏర్పాటు చేసి బాలుడి ఆచూకీ తెలుసుకోవాలని ఆదేశించారు. దీంతో ఆ టీం నూతన సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో అతని ఆచూకీ 12 గంటలలోపే గుర్తించారు. అనంతరం ఆ బాలుడిని కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంటనే స్పందించిన కుబీర్ ఎస్ఐ రవీందర్, ప్రత్యేక టీం లో జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అభినందించారు.

# ఆర్టీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు..



**నిర్మల్ టౌన్ జనవరి,23(ప్రజాజ్యోతి) :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి వ్యాస రచన పోటీలు నిర్వహించారు.విద్యార్థులు బైక్ ల పై వెళ్ళేటప్పుడు ట్రిబిల్ రైడింగ్ చెయ్యొద్దని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని ర్యాష్ డ్రైవింగ్ చేయొద్దని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమములో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ అధ్యాపకులు ఆర్టీసీ కంట్రోలర్ రాజేందర్,రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



– విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన మైనార్టీ వెల్ఫేర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, జనవరి 23 (ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లు పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో 40% డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, వీటితోపాటు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులను నిర్మిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 43 పనుల మంజురీలను కోరుతూ, ఉద్యాన శాఖ తరఫున మంజూరు చేసే తుంపర సేద్యం కు సంబంధించి 3600 యూనిట్లను మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నేరుగా నివేదికలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సేవా సంఘం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, జనవరి 23 (ప్రజా జ్యోతి):** పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామంలో రెడ్డి సేవా సంఘం నూతన భవణ నిర్మాణానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, వెంకటయ్య యాదవ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించిన ఆయిల్ ఫెడ్ ఎం.డి షేక్ యాస్మిన్ భాష



–ఆయిల్ ఫామ్ పంట సాగుపై విశేషమైన స్పందన ఎండి యాస్మిన్ భాష

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 23:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఎండి,యాస్మిన్ భాష బీచుపల్లి ఆయిల్ ఫామ్ నర్సరీని తనిఖీ చేసి జోగులంబ జిల్లా కలెక్టర్ బి యం,సంతోష్ ను ఆఫీసులోమర్యాదపూర్వకంగా కలిసి బీచుపల్లి విజయవర్ధిని ఆయిల్ ఫెడ్ లో ఆయిల్ ఫామ్ నర్సరీ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.హార్టికల్చర్ ఫీల్డ్ స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.అదేవిధంగా అభ్యుదయ రైతు బాలకృష్ణారెడ్డి నుండి ఆయిల్ సాగు పంట వివరాలు దిగుబడి వాటి వలన రైతులకు ఎంత ఆదాయం వస్తుంది అంతర్ పంటలు వేసే విధానం సాగులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకోవడం జరిగింది.ముందు ముందు చాలామంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి మొగ్గు చూపుతున్నారు ఇప్పటికే విశేషమైన స్పందన ఉన్నదని ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ భాష వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ పెడ్ ఎండి యాస్మిన్ భాష, జిఎం,సుధాకర్ రెడ్డి, ఉద్యానవన జిల్లా అధికారి అక్బర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్ ఆర్టికల్చర్ ఆఫీసర్స్ ఇమ్రాన్,రాజశేఖర్, మహేష్,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జననం తప్ప మరణం లేని మహనీయుడు..

-దేశం కోసం జీవితాన్నిధారపోసిన మహానాయకుడు నేతాజీ

-నేతాజీకి నివాళులు అర్పించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల జనవరి 23 (ప్రజా జ్యోతి) :** జననం తప్ప మరణం లేని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా గురువారం జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, సుభాష్ చంద్ర బోస్ గారు స్వతంత్ర భారత సమరంలో కీలక పాత్ర పోషించారని, 1930లలో ఆయన గాంధీ మార్గాన్ని అనుసరించి దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని చెప్పారు. 1938లో, కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికైన నేతాజీ, దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడ్డారని తెలిపారు. 'ఆజాద్ హింద్ ఫౌజ్' ఏర్పాటు చేయడంతో అంతర్జాతీయస్థాయిలో నేతాజీకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. నేతాజీ సైన్యం జపాన్ మద్దతుతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిందని వెల్లడించారు. నీ రక్తాన్ని నాకు ఇవ్వు.. నీకు నేను స్వేచ్ఛ ఇస్తా..అంటూ నేతాజీ ఇచ్చిన నినాదం దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని మలుపుతిప్పి ందన్నారు. జననం తప్ప మరణం లేని మహనీయుడు, దేశం కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహానాయకుడు నేతాజీ అని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్







పదవ తరగతిలో 10/10 సాధించిన ప్రతి విద్యార్థికి మొబైల్ ఫోన్

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జనవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై భోజనం చేయడమే కాకుండా, వారి అభ్యాస పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం, వారి సమస్యలు తెలుసుకోవడం ద్వారా, ఆచరణాత్మక పరిష్కారాలను సూచించినారు. అంతేకాకుండా, భోజనం తయారుచేసే సిబ్బందిని వ్యక్తిగతంగా ప్రశంసించడం ద్వారా వారు చేసే సేవకు గౌరవం చూపించారు. విద్యార్థుల కోసం ప్రతిరోజూ రుచికరమైన మరియు పోషకమైన భోజనం అందించాల్సిందిగా వంట సిబ్బందిని ప్రోత్సహించడం, ముఖ్యంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు మొబైల్ ఫోన్ బహుమతిగా అందజేస్తానని హామీ ఇచ్చి, విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు .కలెక్టర్ విద్యార్థులకు కష్టపడి చదువుకోవడం ద్వారా తమ కుటుంబానికి, పాఠశాలకు, మరియు కొల్లాపూర్ ప్రాంతానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఇలా విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా, వారి భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని తెలిపారు. అధికారుల సందర్శన ద్వారా విద్యార్థులు మాత్రమే కాకుండా పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు సమాజానికి సానుకూలమైన మార్పులను తీసుకురాగలదని సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థుల విజయం కోసం మరింత మెరుగైన వసతులు కల్పించడంపై చర్చ జరిపిన కలెక్టర్, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలను పరిశీలించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉండే సౌకర్యాల ప్రాముఖ్యతను పాఠశాల సిబ్బందికి వివరించి, మెరుగైన ఫలితాలను సాధించేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ బన్సీలాల్ తహసిల్దార్ విష్ణువర్ధన్ రావు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రతి అర్హునికి సంక్షేమ ఫలాలు అందజేస్తాం

సంక్షేమ పథకాల అమలుకు వెన్నచర్ల గ్రామంలో సమీక్ష సమావేశంలో, కొల్లాపూర్ గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్

మూడో రోజు కొనసాగుతున్న గ్రామసభలు



**నాగర్ కర్నూల్ జనవరి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల ద్వారా ప్రతి అర్హునికి సంక్షేమ ఫలాలు అందిస్తామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం గ్రామసభల్లో భాగంగానాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని వెన్నచర్ల గ్రామ సభకు, కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని 14 వ వార్డులో (నరసింగరావు పల్లి)గల వార్డు సభకు హాజరైన జిల్లా కలెక్టర్ . మూడో రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల అమలుకు అర్హులను గుర్తించేందుకు,అనర్హులను ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చూసేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభకుజిల్లా కలెక్టర్ వెన్నచర్ల గ్రామ సభకు హాజరయ్యారు. గ్రామ సభ లో అధికారులు ప్రాథమికంగా సేకరించిన అర్హుల సమాచారాన్ని చదివి వినిపించారు. అనంతరంఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని, ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అంతే కాకుండా గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టరు తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కలెక్టరు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో భన్సీలాల్, నోడల్ ఆఫీసర్ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసమూర్తి, మున్సిపల్ చైర్మన్ రమ్య, తహశీల్దార్ ఎంపిడిఓ, ప్రజా ప్రతినిధులు , గ్రామస్తులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ బ్రహ్మోత్సవాలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 23:** అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ లో ఈనెల 30 వ తేది నుండి ఫిబ్రవరి 3 వ తేది వరకు జరగనున్న జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు మరియు శ్రీ బాల బ్రహ్మేశ్వరస్వామి మహా శివరాత్రి ఉత్సవాలకు రావాల్సింది తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని ఆహ్వానించిన ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ ఆధ్వర్యంలోజోగులాంబ అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు,మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి.

# అంబేద్కర్ యువజన సంఘం పోరాట ఫలితంగానే డయాలసిస్ సెంటర్

-పృథ్వీరాజ్-అంబేద్కర్ యువజన సంఘం,అధ్యక్షులు

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 23 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ నియోజక వర్గ పరిధిలోని డయాలసిస్ బాధితులు నారాయణ పేట, మహబూబ్ నగర్ వంటి పట్టణాలకు డయాలసిస్ చేసుకోవడానికి వెళ్లే క్రమంలో వారు,వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను మానసిక కృంగుబాటును అర్థం చేసుకొని అంబేద్కర్ యువజన సంఘం మఖ్తల్ గా తక్షణమే తప్పకుండా మఖ్తల్ లో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలనే ఒకే డిమాండ్ తో మఖ్తల్ తహసిల్దార్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పలుమార్లు మరియు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి వినతి పత్రాలు ఇవ్వడం,నిరసన కార్యక్రమాలు చేపట్టడం మొదలైన వాటి ద్వారా నిరంతరాయంగా దృష్టి పెడ్తూ పోరాటం చేయడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం మఖ్తల్ ఆధ్వర్యంలోని బాధితుల న్యాయమైన నిరసనను పరిగణనలోకి తీసుకొని శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరితో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గార్లకు మఖ్తల్ మరియు ఆత్మకూరు లలో డయాలసిస్ సెంటర్స్ ఏర్పాటు చేసినందుకుగాను వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు వారికున్న సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాటం చేయడం ద్వారానే మాత్రమే పరిష్కారం అవుతాయని అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ప్రజలకు పిలుపునిస్తున్నము..అదే విధంగా ఇక మీదట కూడా మా అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ నియోజకవర్గ ప్రజా సమస్యలపై వాటి పరిష్కారానికై నిబద్ధతగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు బండారి వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు శ్రీహరి తేజ వర్ధన్,గొల్లపల్లి రాజు,రామచందర్, మాలెకట్టి శ్రీనివాసులు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మనిషి:-మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్



**కొత్తగూడ జనవరి 23(ప్రజాజ్యోతి ) :** (మూగ) సాయిలుకు బట్టలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నరు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన చిన్నల సాయిలు (మూగ) తనను ఎవరు పట్టించుకోకపోవడంతో గత కొంతకాలంగా కొత్తగూడ మండల కేంద్రంలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు నిత్యం ఒకే బట్టలపై ఉండడంతో చూసిన నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య . లావణ్య వెంకన్న లు బట్టలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు .

# సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు



ఘనంగా నివాళులర్పించిన గ్రామ పౌరులు

**వర్ధన్నపేట జనవరి 23 (ప్రజా జ్యోతి ):** భారత విప్లవ యోధుడు స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ 128 వ జన్మదినాన్ని , వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. విప్లవం ద్వారానే స్వతంత్రాన్ని సంపాదించవచ్చు అని భారత యువకుల్ని భారత స్వాతంత్రం వైపు నడిపించిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు దీకొండ ఉపేందర్, పోషల మధుకర్, బూడిద శ్రీనివాస్, గడ్డల శ్రీనివాస్, బేతి వెంకట రమణ, పోశాల సుధాకర్ ,కక్కర్ల ఆగయ్య ,భేతి వేణు కుమార్, తాళ్ల పెల్లి నరసింహులు, బెల్లి బచ్చన్న ఆబర్ల సాంబరాజు, కావటి రాజు, లక్ష్మీరాం నా యక్, మాజోజుసత్యనారాయణ,మాజోజుశ్రీనివాస్.గ్రామప్రజలు పాల్గొన్నా రు...

# యువతకు స్ఫూర్తి నేతాజీ..



-16వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న
-16వ డివిజన్ లో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి పండ్లు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు కార్యకర్తలు

**వరంగల్,(ప్రజాజ్యోతి):** బ్రిటిష్ వాళ్ళకి సింహ స్వప్నం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బీజేపీ పార్టీ 16వ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న అన్నారు.గురువారం రోజున సుభాష్ చంద్రబోస్జయంతి సందర్భంగా 16వ డివిజన్ లో బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహనికి పూల మాల వేసి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు,డివిజన్ కౌన్సిల్ గోదాసి అశ్విని కుమార్,బీజేపీ జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు బండారు కళ్యాణి,బీజేపీ జిల్లా నాయకులు సుంకరి రాజు,జాలిగాపు రాంప్రసాద్,శక్తి కేంద్ర ఇంచార్జ్ బైకని వెంకటేష్,భూత్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు బీజేవైఎం నాయకులు విజయ్ స్థానిక నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 23, ప్రజా జ్యోతి. :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 8వ డివిజన్ గుడిబండల్ వద్ద స్మార్ట్ సిటీ కింద 1 కోటి రూపాయలతో గుండి బండల్ నుండి టైలర్ స్ట్రీట్ వరకు నిర్మించనున్న సి.సి. రోడ్డు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు మరియు నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తక్కలపల్లి మనోహర్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మన్, మాజీ కార్పొరేటర్లు పుప్పల ప్రభాకర్, వీరగంటి రవీందర్, నాయకులు పులి రాజు, నలుబోల సతీష్, జిల్లా మహి ళా కాంగ్రెస్ అధ్యకురాలు బంక సరళ, మహమ్మద్ జాఫర్, మన్నన్, సంసాని వంశీ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# నల్లు శ్రీకాంత్ రెడ్డికి మంత్రి పొంగులేటి పరామర్శ

– శ్రీకాంత్ రెడ్డికి మాతృవియోగం

**మరిపెడ,జనవరి23(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కాంట్రాక్టర్ నల్లు శ్రీకాంత్ రెడ్డికి మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి నల్లు పద్మ(60) బుధవారం అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బురహాన్ పురంలోని శ్రీకాంత్ రెడ్డి ఇంట్లో గురువారం పద్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి సోదరుడు నల్లు అశోక్ రెడ్డి,కుటుంబసభ్యులను పరామర్శించి,ఓదార్చారు.మంత్రి వెంట ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్ మువ్వా విజయ్ బాబు,జిల్లా డీసీసీబీ చైర్మెన్ తాళ్లూరి బ్రహ్మయ్య,నూకల అభినవ్ రెడ్డి, పానుగోలు రాంలాల్,గంధసిరి అంబరీష,కాంగ్రెస్ నాయకులు పాశం నరేష్ రెడ్డి,ఖమ్మం జిల్లా నాయకులు కళ్లెం జాన రెడ్డి ఉన్నారు.



నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..

ఖమ్మం జిల్లా పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తంబూరి దయాకర్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమల్లు, కోట వెంకట్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,కుడితి వెంకట్ రెడ్డి, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, రామసహాయం రఘునందన్ రెడ్డి, కుడితి నర్సింహా రెడ్డి తదితర ప్రముఖ నాయకులు నల్లు పద్మకు నివాళులర్పించారు.పరామర్శించిన వారిలో నల్లబోలు ప్రవీణ్ రెడ్డి,తేజావత్ నెహ్రు,తేజావత్ భరత్,మాజీ ఎంపీటీసీ గుగులోతు రమేష్,రాచంకొండ అంజి, ఈర్ల రవి తదితరులున్నారు.

# ప్రధాన కూడల్లో రోడ్లు అధ్వానం

రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

**భూపాలపల్లి బ్యూరో జనవరి 23 (ప్రజాజ్యోతి) :** మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ పద చౌక్ వద్ద రోడ్డు పరిస్థితి అధ్వనంగా గుంతలు పడి ప్రజలకు అసౌకర్యంగా మారాయి. వచ్చిపోయే వాహన దారులు నానా ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కూడలిలో భారీ గుంతలు ఏర్పడి టు వీలర్ వాహనదారులు కింద పడిపోయి గాయాలైన పరిస్థితులు ఉన్నాయని కార్లు లారీలు ఎన్నో ఆ గుంతలో పడి వాహనాలు చెడి పోతున్నాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. ఇదే కాకుండా ప్రధాన రహదారులను ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రధాన రోడ్లపై దృష్టి సారించి శ్రీ పద విగ్రహం మూల మలుపు దగ్గర గుంతలు పడకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మరమ్మతులు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.





# గ్రామ సభలతో ప్రజల్ని మభ్యపెడుతున్న ప్రభుత్వం

భారతీయ జనతా పార్టీ జిల్లా
అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి

**వర్ధన్నపేట జనవరి 23 (ప్రజా జ్యోతి ):** స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనే దమ్ము లేక ప్రజల్ని గ్రామసభలతో మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కుంటి సాకులు చెబుతూ తప్పుడు సర్వేలు నిర్వహించి అర్హులైన వారిని కూడా జాబితాలో నుంచి తొలగించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే లిస్టులో పేర్లు చేర్చి అర్హుల జాబితా ప్రకటిస్తున్నారని అదేవిధంగా ఎన్నికల సమయంలో రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాత్రం ఉపాధి హామీ పథకాన్ని ప్రాతిపదికగా తీసుకొని తూతూ మంత్రంగా పథకాన్ని అమలు చేయడానికి చూస్తుందని మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. అదేవిధంగా రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి 15000 రూపాయల చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు 12,000 మాత్రమే ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. ఇక పోతే పెన్షన్లపై మాట్లాడడానికి ప్రభుత్వానికి దమ్మే లేకుండా పోయిం దని అదేవిధంగా ప్రకటించిన జా బితాలో పేర్లు ఉన్న వారికి కూ డా ఎప్పటి వరకు ఇండ్లు నిర్మించి ఇస్తారో తేదీ చెప్పాలని డి మాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ప్రజల్ని మరో సారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కాబట్టి ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి మహే ందర్ రెడ్డి ప్రజలను కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పే విధం గా భారతీయ జనతా పార్టీ ప్రజ ల తరపున పోరాడి ప్రజలకు రావలసిన పథకాలను ప్రభు త్వంపై ఒత్తిడి తెచ్చి సాధించే విధంగా పోరాటం చేస్తామని మహేందర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కూడా ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని గుర్తించి ప్రజల్ని మోసం చేయకుండా వారి ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు న్యాయం చేయకూరే విధంగా పని చేయకపోతే వారిని కూడా గ్రామాల్లో తిరగనివ్వమని మహేందర్ రెడ్డి అన్నారు...



# నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు



టిడిపి నాయకులు కందుకూరి నరేష్

**వర్ధన్నపేట జనవరి 23 (ప్రజా జ్యోతి ):** యువతేజం ప్రజలే దేవుళ్ళు అన్న తాత రామారావు నినాదాన్ని మనసారా నమ్ముతున్న యువ నాయకులు నారా లోకేష్ . నేటిని చక్కదిద్దుకుంటూ, రేపటికి ఆశ కల్పించుకుంటూ, నడిచిన వాడే, నడిపించే వాడే, నిలిచేవాడే నాయకుడు, సహాయం చేసే గుణం ఆయన నైజం, న్యాయం ఆయన తత్వం . తండ్రిలోని మంచితనాన్ని పునికి పుచ్చుకొని కష్టాల్లో ఉన్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ. పసుపు జెండాని నమ్ముకున్న వారికి కొండంత అండగా నిలుస్తూ. అన్నా అంటే నేనున్నా అనే భరోసాని కల్పిస్తూ, నాయకులకు ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలుస్తూ, తాతకు తగ్గ మనవడిగా తండ్రికి తగ్గ తనయుడిగా ఎల్లవేళలా ప్రజాసేవకు అంకితమైన యువ నాయకుడు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గోనె మధుకర్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి లోకేష్ బర్త్ డే సందర్భంగా కేక్ కటింగ్ చేసి తర్వాత పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల టౌన్ అధ్యక్షులు చిదురాల రామన్న , పరకాల మహిళా నాయకురాలు మెహరాజు బేగం, గీసుకొండ మండల అధ్యక్షులు తాటి సాంబశివరావు ,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుల్లు రవి, మండల ఉపాధ్యక్షులు, రాజేశ్వర్ రావు, పాల్గొన్నారు...

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి..

పరకాల సిఐ క్రాంతి కుమార్.

**పరకాల, జనవరి 23, ప్రజా జ్యోతి.:** రోడ్డు రక్షణ వారోత్సవాలలో భాగంగా నడికూడ ప్రభుత్వ పాఠశాలలో పరకాల సిఐ వి క్రాంతి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అందరూ తూచా తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ వేసుకోవాలని. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. అందరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జీవనం సాగించాలని కోరడం జరిగింది.

# ప్రజాపాలన కాదు ప్రజా వ్యతిరేక పాలన

కమలాపురం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్

**మంగపేట, జనవరి 22(తెలుగు ప్రభ ):** ప్రజాపాలన కాదు ఇది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ అన్నారు.కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభల పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఈరోజు ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ సాక్షిగా ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామసభలు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చిందని,ప్రతి గ్రామం లో తిరగబడుతున్న ప్రజలు, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే మీ ఏడాది కాంగ్రెస్ పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని,గురువారం ఇందిరమ్మ ఇల్లు మరియు వివిధ పథకాలపై అర్హులైన వారిని ఎంపిక చేయాల్సి ఉండగా, అలా చేయకుండా ముందుగా అనుకున్న దాని ప్రకారం గ్రామ సభను తూతూ మంత్రంగా నిర్వహించారని, ఇది గమనించిన లబ్ధిదారులు,ప్రజలు తిరగబడ్డారని వారికి సమాధానం చెప్పలేక అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారని,రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికి ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తున్నారని,మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా,ఆరు గ్యారెంటీలు అమలు ఒక మోసం అని,ఏడాది కాలంలో మీరు చేసిన మోసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని,నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తూ, అడుగడుగునా ప్రశ్నిస్తున్నారని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను కెసిఆర్ గారు రాష్ట్ర ప్రజలకు సమర్థవంతంగా అందజేశారని,ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని,ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్టియు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎస్కె కుర్బాన్ ఆలీ, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పబ్బోజు సత్యనారాయణ చారి, యలవర్తి శ్రీనివాసరావు,నడిగొట్టు సాంబయ్య,భూక్య రాజేష్, మండల ఎస్సీ సెల్ నాయకులు కదురు మల్లేష్, యాసం హరీష్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు గోమాస చందర్ రావు, కోశాధికారి పగడాల వెంకటరెడ్డి, సంయుక్త కార్యదర్శి భూక్యరాములు, బీసీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి పంజాల సత్యం, రైతు కమిటీ అధ్యక్షుడు పున్నం అనిల్ రెడ్డి, ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షుడు గాజర్ల రాము, గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు కొండూరి పద్మావతి, ప్రధాన కార్యదర్శి గుగులోతు తిరుపతమ్మ, కమిటీ సభ్యులు తుక్కాని లక్ష్మి, కళ్యాణి, అంజమ్మ, ఝాన్సీ, పార్టీ నాయకులు దోమల నర్సయ్య,చుక్క రీసన్, గద్దల రఘు,గ్రామ షోషల్ మీడియా ఇంచార్జ్ బీస్ సాంబయ్య, పార్టీ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు ఓచోట...అమ్మకాలు మరోచోట...!

### జీరో ఇసుక దందాను అడ్డుకున్న స్థానికులు

### ఎమ్ వి ఐ కి టిప్పర్ అప్పగింత, కేసు నమోదు





**మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):** ప్రాజెక్టుల పేరిట అనుమతులు... ఒక్క ట్రిప్పు అక్కడ దిగుమతి.... పది ట్రిప్పులు బ్లాక్ మార్కెట్ కు తరలింపు.... ప్రభుత్వాలు మారినా... ఎన్ని నిబంధనలు పెట్టినా... కాసులు కురిపిస్తున్న అక్రమ ఇసుక దందాకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో జీరో దందాకు పాల్పడుతున్నారంటూ ఇసుక టిప్పర్ ను అడ్డుకున్న స్థానికులు అధికారులకు అప్పగించిన సంఘటన జరిగింది. మర్రిగూడెం మండలం, ఇందుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని శివన్న గూడెం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టు పేరిట అనుమతులు పొంది జాజిరెడ్డిగూడెం ఇసుక ర్యాంపు నుండి లోడైన ఇసుక టిప్పర్ ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా మిర్యాలగూడ కు చేరుకొని ఇసుక వ్యాపారానికి ప్రయత్నిస్తుండటంతో స్థానిక వ్యాపారులు గమనించి అడ్డగించారు. ఈ సందర్భంగా స్థానికులు కిరణ్ తదితరులు మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఇసుక వ్యాపారులు అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ నిబంధనలు అనుసరిస్తూ కాళేశ్వరం తదితర ప్రాంతాల నుండి ఇసుక తీసుకువచ్చి పట్టణ ప్రజలకు న్యాయమైన ధరకు విక్రయిస్తున్నామని, కానీ కొందరు అక్రమ దందాకు తెరలేపి ఎక్కడో ప్రాజెక్టుల పేరిట అనుమతులు తీసుకొని అడ్డదారుల్లో మిర్యాలగూడ తరలిస్తూ తక్కువ రేటుకు విక్రయిస్తూ మా పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిబంధనల మేరకు లారీలో పరిమితి మేరకు ఇసుక తీసుకువస్తున్నామని,కానీ జీరో దందా రాయుళ్ళు టిప్పర్లలో సామర్థ్యానికి మించి టన్నులకొద్దీ అదనంగా తరలించుకు వచ్చి ఏదేచ్చగా జీరో దందా కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పరిమితి కి మించి ఎక్కువ టన్నుల లోడుతో ఉన్న టిప్పర్ను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎం.వి .ఐ లాల్ కోట వీరస్వామి మాట్లాడుతూ ఇసుక టిప్పర్ పరిమితికి మించి 15 టన్నుల ఎక్కువ సామర్థ్యం ఉండటంతో టిప్పర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



CONSUMER COPY
GOVERNMENT OF TELANGANA
Telangana Mineral Development Corporation
FORM - E - TRANSIT PASS
SURYAPET District

| | |
|---|---|
| Name of the Mineral | SAND |
| Agency Name | PSNR Projects |
| Date & Time of Despatch | 2025-01-23 07:28:34.660 |
| Transit Pass No | TRAN9DFC34B7 |
| Consignee Name | Jaji Shivannagudem IRR(80K) |
| Stockyard Address | Jajireddygudem(V&M), Suryapet District. |
| Stockyard Person Contact No | Anil,Ph:9948996858 |
| Delivery Address | Formation of Shivannagudem Balancing Reservoir at Shivannagudem(V), H/o Indurthy (V), Marriguda(M), Nalgonda District under Dindi Lift Irrigation Scheme from 0.000 km to 3.600 Km - Package 6.-Shivannagudem,Indurthy,Marriguda,NALGONDA |
| Contact Number | 9640945102 |
| Loaded Quantity (MT) | 35.00 |
| Vehicle Regn. No | TG07U1338 |
| Driver Name | ESWER |
| Contact Number | 7569850772 |

M/S TGMDC
Signature

** Please do not pay any bribe or tips to anyone in the stockyard....If you pay it will lead to loss of their job and livelihood and your vehicle will not be allowed to take sand from TGMDC stockyards ....If any one demands money please inform TGMDC call center through phone no. 040-23393814.

# ప్రజా ఉద్యమాలతో పాలకుల విధానాలను ఎండగడతాం...!

### 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో సీపీఎం రాష్ట్ర మహాసభలు

### - గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణలో తమ్మినేని





**మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):** పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గురువారం గాదే శ్రీనివాస్ రెడ్డి విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. తోలుత ఈదులగూడెంలోని సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే సిపిఎం జెండానుకేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. అక్కడినుండి రాజీవ్ చౌక్ మీదుగా రామచంద్ర గూడెం లోని గాదె శ్రీనివాసరెడ్డి స్తూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించా రు. స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మితో కలిసి ఆయన మాట్లాడారు. పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంత చేయడం ఎవరి తరం కాదని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. అమెరికాలో ట్రంప్ గెలిస్తే దేశానికి లాభం జరుగుతుందని కొందరు భావించారని కానీ, దేశ

ఆర్థిక వ్యవస్థ పై భారం పడే అవకాశం ఉందని అన్నారు . ట్రంపు ఆంక్షలు వల్ల భవిష్యత్తులో దేశ యువతకు నష్టం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మెజార్టీ కోల్పోయినా స్వభావం మాత్రం మార్చుకోలేదని విమర్శించారు సంక్షేమాన్ని రద్దుచేసి రాజ్యాంగాన్ని చట్టాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాలుజరుగుతున్నాయని భవిష్యత్తులో శ్రామికరంగ ఉద్యమాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఇచ్చిందని ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం స్వేచ్ఛ కల్పిస్తూ నిర్బంధాలను రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అఖిలపక్షాల అభిప్రాయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలకు గురికావాల్సి వస్తుందని చెప్పారు. ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించేందుకు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, నారీ ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, వీరేపల్లివెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శిలు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, రవి నాయక్,శశిధర్ రెడ్డి, వరలక్ష్మి,పరశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్ గాదె శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు గాదె పద్మ, ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ ఆశయ సాధన కోసం యువత ముందుండాలి..




### - ఎ ఐ ఎఫ్ బి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ పరంగి రాము

### స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం

**మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):** స్వాతంత్ర పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించేందుకు యువత ముందుండాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ పరంగి రాము అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నేతాజీ 129వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం ఆనాడు ఏవిధంగా పోరాటం చేశారో, ప్రస్తుత దేశ పరిస్థితుల పట్ల యువకులు అవగాహన పెంచుకొని సమస్యలపై పోరాడాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ తరపున అన్ని స్థానాలకు పోటీ చేస్తామని అన్నారు. ఆశావాహులు ఎవరు ఉన్నా తమను సంప్రదిస్తే పార్టీ తరపున అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి శాంతి కుమారి, జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, కడ మంచి సీతమ్మ, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ఎండి జలీల్, ఎస్కె జావీద్, పర్శనబోయిన వెంకటేశ్వర్లు, నాగయ్య, మచ్చ ప్రభాకర్, రామకృష్ణ, విజయ్ వెంకన్న సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ ఆలోచనా విధానం, పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం కావాలి....!



### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచనా విధానం, పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) అన్నారు. నేతాజీ 129వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ నగర్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేసి బ్రిటిష్ వారితో నేతాజీ చేసిన పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలన్నారు. సమస్యల పట్ల యువత నేతాజీ స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు. నేతాజీ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ఊరేగింపుగా విగ్రహం వద్దకు చేరుకున్నారు. బిస్కెట్లు పంపిణీ చేశారు. నేతాజీ జీవిత చరిత్ర పై వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి,ఎంఈఓ బాలు నాయక్, ఉపాధ్యాయ బృందం భీమ్లా నాయక్, శ్రీపతి శ్రీనివాస్, నూరి బేగం, అలివేలు,సునీత, కళ్యాణి, వసంత, శోభ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన మహిళా శిశు సంక్షేమ సెక్రటరీ



**చిట్యాల డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** చిట్యాల పురపాలికలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్ గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సందర్శించారు. అంగన్వాడీ కేంద్రం ప్రీ స్కూల్ మెటీరియల్ను, చిన్నారులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. కేంద్రం నిర్వహణ పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్లు అపర్ణ, దాడి అరుణ ఉన్నారు

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని



**చిట్యాల జనవరి 23 ప్రజా జ్యోతి :** అర్హులైన నిరుపేదల ందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజేయాలని, అధికార పార్టీ నేత లకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్లు చూడాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని గురు వారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే రైతుల ందరికీ రైతు బంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆమె కోరారు.

# దరఖాస్తులు నిరంతర ప్రక్రియ



**చిట్యాల జనవరి 23 ప్రజా జ్యోతి:** సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి అన్నారు. పురపాలికలోని 9, 10, 11 ,12 వార్డులలో కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, రెమిడాల లింగస్వామి, శిలువేరు మౌనిక ల ఆధ్వర్యంలో గురువారం జరిగిన వార్డుల సభలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, నాయకులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, శ్రీ కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, ఏర్పుల పరమేష్, ఎద్దుల పూరి కృష్ణ, కోనేటి కృష్ణ, శిలువేరు శేఖర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు వార్డుల ప్రజలు పాల్గొన్నారు

# న్యాయం చేయాలనీ మంత్రికి వినతి పత్రం అందజేత



**భువనగిరి,జనవరి 23.(ప్రజా జ్యోతి) :** చేనేత జౌలి శాఖ మంత్రి తుమ్మల, నాగేశ్వ రరావుకు పవర్ లూమ్స్, మరియు చేనేత కార్మికులను ఇబ్బందికి గురి చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని పద్మశాలి చేనేత కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెరుగు లక్ష్మి నారాయణ మాట్లాడుతు,భువనగిరి పట్టణ ంలోని, అర్బన్ కాలనీలో గత, 40 సం వత్స రాలుగా చేనేత వృత్తిని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని అర్బన్ కాలనీలోని,తన నివాసమందు ఒక పౌర్ణమి నడుపుకుంటూ తన కు టుంబాన్ని పోషించు కుంటున్నానని అన్నారు. కొంతమంది కక్ష కట్టి ఆ పవర్ నుంచి వల్ల కాలుష్యం ఏర్పడుతుందని అధికారులకు ఫిర్యాదు,చేసి పవర్ రూం ను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇట్టి విషయంపై స రియైన న్యాయం చేయాలని చేనేత కార్మికులను ఆదుకో వాలని తెల ంగాణ రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వేడు కున్నామని తెలిపారు సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేసి సత్వర న్యాయం అందజేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం




### అంగన్వాడి కేంద్రం చిన్నారుల చదువుకి తొలిమెట్టు

**చింతపల్లి జనవరి 23 (ప్రజాజ్యోతి) :** చింతపల్లి మండలం మధనాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం కల్పన కుమార్తె అయినా వేదశ్విని అనే చిన్నారికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్ మమత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ సుగుణ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు గాని అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేసుకొనటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మమత, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ఆన్లైన్,గొలుసుకట్టు మార్కెటింగ్ యాప్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్



**తుంగతుర్తి, జనవరి 23, (ప్రజా జ్యోతి):** మోసపూరితమైన యాప్ లతో అత్యాశకు పోయి డబ్బులు పెట్టి మోసపోవద్దనీ తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీను నాయక్ ఉన్నారు. గురువారం తుంగతుర్తి సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... సైబర్ నేరాల పట్ల సర్కిల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆన్లైన్,గొలుసు కట్టు,మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని,గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లి మోసపోవద్దనీ పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల,ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని అన్నారు. కొన్ని గంటల్లో,ఒక రోజులోనే,వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తానంటూ,ఆన్లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ,ఆశావాహులకు ఏర వేస్తున్నారని,ఆన్లైన్ ట్రేడింగ్, గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారని,వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్టూడెంట్స్,రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో, నమ్మిస్తూ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన సంవత్సరానికి రెట్టింపు అవుతుందని,తమ కంపెనీ మెంబర్గా జాయిన్ అయ్యి వాటిని అమ్మితే లక్షలు సంపాదించుకోవచ్చు అని మాయమాటలు చెప్పి జాయిన్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రొడక్ట్స్,గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు,క్రిప్టో కరెన్సీ తో పాటు ఎడ్యుకేషన్ కు సంబంధించిన మల్టీ లెవెల్ మార్కెటింగ్ సెమినార్లు పెట్టి లక్షలాది మందిని బురిడీ కొట్టిస్తున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్లు కొన్ని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి అందులో మిమ్మల్ని ఆడ్ చేసి ఆ గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు చాలా డబ్బులు గెలుచుకున్నట్లుగా మెసేజ్లు స్క్రీన్ షాట్లు పెడుతూ మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని తెలిపారు. చాలామంది విదేశాల్లో ఉండి మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను ఒక రాకెట్ గా నడుపుతారని భారీ లాభాలతో పాటు లగ్జరీకార్లు, ఫారెన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల పన్నుతారని తెలిపారు. సోషల్ మీడియాలో మోసపూరిత ప్రకటనలు చూసి కొన్ని సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన సొమ్మును అనాలోచితంగా అత్యాశకు పోయి గుర్తు తెలియని యాప్ లలో పెట్టుబడి పెట్టి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని అన్నారు. అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు,ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని, ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జిల్లా సైబర్ వాట్సాప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# త్వరలోనే మెదక్ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు-

-మెదక్ పట్టణంలో ట్రాఫిక్ వింగ్ కు శ్రీకారం

- హావేళిఘణాపురం పోలీస్ స్టేషన్ కు పక్కా భవనం

- ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్




**మెదక్ (ప్రజాజ్యోతి )** మెదక్ పట్టణంలో త్వరలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నట్లు మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. గురువారం మెదక్ ఎస్పి కార్యాలయంలో ప్రారంభించిన సెల్యూట్ బెస్, పరేడ్ గ్రౌండ్ తో పాటు గ్యాలరీలకు శంఖుస్థాపన చేసిన అనంతరం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ట్రాపిక్ పోలీస్ లను కూడా ఏర్పటు చేయలేని దౌర్భాగ్యమైన దుస్థితిని మెదక్ కు తీసుకువచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా మెదక్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తో పాటు ట్రాఫిక్ వింగ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు గత సంవత్సరం ఆగష్టు 28, 2024 నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రేటరీ లకు లేఖను అందజేసినట్లు ఆయన గుర్తుచేశారు. అంతే కాకుండా మెదక్ రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయం కు పక్కా భవనం తో పాటు మెదక్ నియోజక వర్గంలోని హావేళిఘణాపురం మండలం పోలీస్ స్టేషన్ కు పక్కా భవనం ను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మాటల్లో చెప్పము... చేసి చూపెద్దాం...- ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

మెదక్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మాట్లలో చెప్పం అని... చేతల్లో చేసి చూపెడ్తామని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. గత పాలనలో మెదక్ ఏ విధంగా అభివృద్ధి చెందిదో ప్రజలందరికి తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యే గెలిచిన ఏడాది లోపే 750 కోట్ల రూపాయల నిధులతో మెదక్ ను అభివృద్ధి దశలో ముందువరుసలో ఉంచానని ఆయన పేర్కొన్నారు.

# ప్రజాపరిపాలన ను సద్వినియోగం చేసుకోవాలి



- పేర్లు లేని లబ్ధిదారులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు
- రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది
- లబ్ధిదారులు పొందే పథకాల్లో జాప్యం ఉండద్దు
- ప్రజాపరిపాలన కోసం వచ్చే లబ్ధిదారులకు అన్ని వసతులను ఏర్పాటు చేయాలి
- జిల్లా అధికారులను ఆదేశించిన మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపరిపాలన కార్యక్రమానికి తిరిగి గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న విషయం అందరికి తెలిసిందేనని... ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నిర్వహించిన ప్రజాపరిపాలన లో నమోదు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు లీస్టులో రాకపోతే ఎవరు కూడా ఆందోళన చెందవద్దని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ లబ్ధిదారులకు తెలియజేశారు. గురువారం మెదక్ లో పర్యటించిన ఎమ్మెల్యే పట్టణంలోని పలు వార్డుల్లో లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడడమే కాకుండా వారి వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరం కొనసాగుతుందని, రేషన్ కార్డు దాని కోసం ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. లబ్ధిదారులు పొందే పథకాల్లో జాప్యం ఉండకుండా అధికారులు చొరవ చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అంతే కాకుండా ప్రజాపరిపాలన కోసం వచ్చే లబ్ధిదారులకు అన్ని విధాలుగా వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదేశించారు. అనంతరం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఏవిధంగా రిజిష్టర్ లో నమోదు చేస్తున్నారన్న విషయాన్ని పరిశీలించారు.

# పేద ప్రజల కోసమే సంక్షేమ పథకాలు

అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమిద్



**చిన్నాకోదూర్, జనవరి 23 (ప్రజా జ్యోతి):** మండల పరిధి గంగాపూర్ గ్రామంలోని పేద ప్రజల కోసమే సంక్షేమ పథకాలు కొరకు గ్రామ ప్రజలు గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వాలని.అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమిద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామ సభలోని సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఆందోళనాలు పడదు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇస్తాం

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.




**నారాయణఖేడ్:** అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ పంచాయతీ లో గురువారం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన శాసనసభ్యులు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకమందే విధంగా మ ప్రభుత్వం మరియు నేను కృషి చేస్తానని అన్నారు . పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగు తుందని అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుందని అని అన్నారు. ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని అన్నారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరుతున్నాం అని అన్నారు. ప్రజా పాలన అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి ఎవరు కూడా ఆందోళన చేద్దాం చెందవద్దని కోరారు, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా సమస్య వస్తే తన దృష్టికి తేవాలని తెలిపారు. అనంతరం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో తానికిచేయడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్వో భాస్కర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,మాణిక్యం, గిరిధర్ చౌహాన్,శివ రెడ్డి, నగాభూషణ్ రెడ్డి, అనతసాగర్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొంటున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లవేళలా పోలీసుల కృషి







పోలీస్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

పోలీసుల సేవలే ప్రథమ కర్తవ్యం

రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ వెల్లడి

**మెదక్ (ప్రజాజ్యోతి ), 23 , జనవరి-2025,**తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ పోలీస్ పనిచేస్తుందని ..రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తెలిపారు.గురువారం డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు విచ్చేసిన డిజిపి డాక్టర్ జితేందర్ ను పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్, అనంతరం పండితులు వేదమంత్రాలతో డీజీపీకు స్వాగతం పలికారు.సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతులో పాల్గొన్న డిజిపి డాక్టర్ జితేందర్ గౌరవ వందన స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు మంచి పరే గ్రౌండ్ రావడం శుభ సూచికం అన్నారు

పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా మీకోసం నేనున్నానని అన్నారు.పోలీసులు క్రమశిక్షణ తో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుంది చెప్పారు.పోలీసులకు సంబంధించిన ప్రతి విషయన్ని ప్రభుత్వం దగ్గర తీసుకువెళ్తానన్నారు సరెండర్ లివులు బిల్లుల కోసం200 కోట్ల రూపాయలు ప్రభుత్వం రిలీజ్. చేయడం జరిగిందని చెప్పారు.ఆరోగ్య భద్రతకోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు డిజిపి తెలిపారు.మీకోసం నేనున్నాను అంటూ డీజిపి.. మెదక్ పోలీస్ శాఖకు భరోసా కల్పించారు.అమీన్పూర్, రాయపోల్, చేగుంట, నార్సింగి,మండల కేంద్రాలలో కొత్త బిల్డింగు ల మంజూరుకు. ఇతర కొత్త మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాం . అన్నారు.మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ గల అధికారిగా ప్రథమ స్థానంలో నిలుస్తారన్నారు.నేను నిర్మల్ ఏసీపీగా ఉన్నప్పుడు ఆయన కడెం ఎస్పైగా పనిచేశారని చెప్పారు.అప్పటినుండి మెదక్ ఎస్పీ ఉదయ కుమార్ రెడ్డి పనితీరు తెలుసన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారు. అని అన్నారు ప్రజల శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారు అని వివరించారు.నక్సల్స్ సమస్యల మీద నార్కోటిక్ డ్రగ్స్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అని పేర్కొన్నారు.తెలంగాణ పోలీసు పటిష్టంగా ఉంది టెక్నాలజీని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసును త్వరితన ఛేదించేందుకు కృషి చేస్తున్నాం. అన్నారు. పోలీస్ శాఖ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది అని చెప్పారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరిగిన వందకు డయల్ చేయాలి అన్నారు.

అర్బన్ ఏరియాలో అయితే పోలీసులు పది నిమిషాలు సంఘటన స్థలానికి చేరుకుంటారు గ్రామీణ ప్రాంతాల్లో అయితే 15 నిమిషాలు సంఘటనకు చేరుకుంటారు. అన్నారు. పోలీస్ సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు రాష్ట్రంలో వందకు డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. అని వివరించారు.ఏ సమస్య ఉన్న వందకు డయల్ చేయాలి...సైబర్ క్రైమ్ డిజిటల్ క్రైమ్ 1930 సంప్రదించాలన్నారు.ఈ నెంబర్ను ప్రజలందరూ తక్షణమే రిజిష్ట్ చేసుకోవాలి అని తెలిపారు.సైబర్ క్రైమ్ తో 180 కోట్ల రూపాయలు రికవరీ చేశాం అని చెప్పారు. 300.కోట్లను వేరే అకౌంట్ లోకి వెళ్లకుండా అడ్డుకున్నము అని తెలిపారు.ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని తెలిపారు.ప్రపంచ స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 వంటలు సేవలందిస్తుంది అని అన్నారు.

మెదక్

ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పోలీసులంటే 24 గంటలు డ్యూటీలు ఉండే వ్యక్తులు.ప్రతిపక్ష నాయకులకు పోలీసులకు బందోబస్తు కల్పించే రక్షకులు. 24 గంటలు పని చేస్తారు. అన్నారు.కష్టపడి పని చేసే పోలీసులకు పోలీస్ కానిస్టేబుల్ కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు.పోలీస్ మిత్రులకు మెడికల్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. 13 నెలలు కొత్త బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి..యూనిఫామ్ సర్వీస్ లో ఉండి వారికి వారి సమస్యలు చెప్పుకోలేక భయపడుతున్నారు. టిఏ, డిఎల్ కూడా రావడం లేదు అన్నారు.దీన్ని మొదటి ప్రాధాన్యతగా చూడాలి. అని చెప్పారు.ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి కొన్ని పోలీస్ స్టేషన్ భవనాలు చాలా పెండింగ్లు ఉన్నాయి. కొత్త పోలీస్ స్టేషన్ లు కూడా కావాలన్నారు. మాసాయిపేట, నార్సింగి, హవేలీ ఘన్ పూర్, మండలాలకు కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి. అని చెప్పారు.

మెదక్ పట్టణానికి ఒకే పోలీస్ స్టేషన్ ఉంది.అమీన్ పూర్ కు ఒక ఎకరం స్థలం కూడా కేటాయించడం జరిగింది ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.రాయపోల్ పోలీస్ స్టేషన్ అద్దేభవన్లో నడుస్తుంది అక్కడ కూడా నూతన పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణం. అవసరం ఉంటుందన్నారు.కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీలు పని చేయడం లేదనిమండల కేంద్రంలో సిసిటీవీ నిర్వాహనకు సహకరించాలని డిజిపి ని ఎంపీ కోరారు.పోలీసులకు డ్యూటీ తో పాటు శారీరక శ్రమ అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు జిల్లాలో అన్ని మండలాల ఎస్సైలు , కానిస్టేబుల్స్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

పదేళ్లుగా రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వని బీఆర్ఎస్

ఆందోళన లు మాని ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం.



**చిన్నకోదూర్ ,జనవరి 23 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ రాజ్యం ఏంటంటే సౌభాగ్యం పేదల పక్షమే కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ఈ సందర్భంగా ఎన్ .ఎస్. యు .ఐ గ్రామ శాఖ అధ్యక్షులు క్రె. మధు మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల తమ పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం,రూ.500 లకే వంట గ్యాస్,రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు,ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలుచేయడంజరిగిందని,ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద .నెలకు రూ1 వెయ్యిచొప్పున.ఖాతాల్లోజమ,పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను. ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు.పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులఎంపికఉంటుందన్నారు.విషయంలోఎలాంటిఅవినీతికి,అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలి. ప్రభుత్వం ఏకకాలంలో రూ.2లక్షలరుణమాఫీ, సన్నవడ్లకు రూ.500ల చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతం.రాజశేఖర్, వాసరి .గణేష్ ,పంతం.వేణు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాసభాలు కావు అవి కాంగ్రేస్ గయబ్ సభలు!

గ్రామాసభల ముసుగులో అధికారుల ద్వార ఎన్నికల ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డి!

దరఖాస్తులు తప్ప లబ్ధిదారుల ప్రోసిడింగ్ గ్రామాసభాలు ఎందుకు!

ఆంక్షలు లేకుండా సాంక్షన్లు ఇచ్చి ప్రజలను రైతులను ఆదుకోవాలి!

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్




**చిన్నకోదూర్, జనవరి 23(ప్రజా జ్యోతి):**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసమే అధికారులు అడ్డుపెట్టుకొని గ్రామసభల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .ప్రచారం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ లు మాట్లాడుతూ. మండల కేంద్రంలో అధికారులు గ్రామసభ నిర్వహించగా అట్టి సభకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధికారులకు ప్రశ్నలు సంధించగా ఏ ఒక్క ప్రశ్న కూడా సమాధానం చెప్పకపోవడంతో పలు డిమాండ్లతో కూడిన వినతి పాత్రని అధికారులకు అందించ్చి. ఇవి కేవలం దరఖాస్తు పెట్టుకున్న. లిస్ట్ తప్ప అధికారికంగా ఎలాంటి ప్రోస్డింగ్ గాని ఎంతమంది లబ్ధిదారులు అనే లిస్టు కానీ లేదని ఇది కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే దరఖాస్తుదారుల పేర్లు చదివి సాంక్షన్ భ్రమలు కల్పించి స్థానిక ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .నెగ్గాలని చూస్తున్నాడని అన్నారు .గతంలో రుణమాఫీ చేసిన విధంగానే నేటి లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని ఎగనామం పెట్టడానికే రేవంత్ రెడ్డి కుయుక్తులు పన్నుతున్నాడని ఎగనామాల రేవంత్ రెడ్డి ఇగ. మీ. ఆటలు ఏమాత్రం సాగబోవని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని ప్రజలు తిరగబడే రోజులు ఎంతో దూరం లేవని కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను రోడ్ల పోటీ ప్రజలు తిరగనివ్వరని ప్రజా ఆగ్రహానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురికాక తప్పదని మండిపడ్డారు.పోలీస్ పహారలో గ్రామాసభాలు ఎప్పుడు జరుగలేదని రేవంత్ రెడ్డి మాత్రం పోలీసులను ముందు పెట్టి గ్రామ సభలు నిర్వహిస్తున్నాడని ప్రజల చేత ఎన్నికైన రేవంత్ రెడ్డి అదే ప్రజలను పోలీస్ ప్రహరలో ఉంచ్చడం సిగ్గు చేటని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇట్టమేన శ్రీనివాస్, పానుగంటి రమేష్, యం.డి సాద్దిఖ్, తడకమడ్ల శ్రీకాంత్, బైండ్ల సుధాకర్,శేఖర్, గొళ్లపల్లి రాజశేఖరరెడ్డి, మన్నే ఆనంద, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అందరూ సమానమే వి.జగదీశ్వర్ గౌడ్

## –అర్హత ఉన్న ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు

**శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో అధికారుల అధ్యక్షతన మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అభివృద్ధి పథకాలు – ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అమలు,లబ్దిదారుల ఎంపిక కొరకు 21.01.2025 నుంచి 24.01.2025 వరకు ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ సభను పరిశీలించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్.ఈ సంధర్భంగా ఆయన ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు, అధికారులు చూపిస్తున్న చొరవను అడిగి తెలుసు కున్నారు.అధికారులు ప్రజలకు అర్థం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దరఖాస్తుల స్వీకరణ చేయాలసిందిగా సూచించారు.. ప్రజలు ఎలాంటి అధైర్యం లేకుండా వారికి ఉన్న సందేహాలను అధి కారులను అడిగి నివృత్తి చేసుకోవాల్సిందిగా కోరారు.. ఈ కార్యక్రమం గురించి అవగాహన లేని స్థానికులకు, తెలిసినవారు వెళ్లి వారికి తెలియజేసి, అర్హులైన లబ్ధిదారులను ఎంచుకునే క్రమంలో ప్రజలు కూడా తమ వంతు సాయం చేయాల్సిందుగా ఆయన కోరారు.మన వార్డ్ వద్దనే ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొని, దరఖాస్తులు ఇచ్చి లబ్దిదారులందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.



# స్వాతంత్ర్య సమరవీరుల్లో అగ్రగన్యుడు నేతాజీ చంద్రబోస్

### కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమరవీరుల్లో నేతాజీ చంద్రబోస్ అగ్రగన్యుడని కొనియాడారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా మరియు భారతదేశ సైన్యాధిపతి వారి సేవలు మరువలేనివాన్నారు.ఈ కార్యక్రమంలో కొనేటి నర్సింహా రావు, తులసి, నాగిరెడ్డి, వీరేశం, గుబ్బల రమణ, రంగనాథ్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, శైలజ, పాటిల్, మురళి, సంతోష్, త్రిమూర్తులు, నాగార్జున, జగదీష్ చక్రి, పరుశురాం, డి రవి, సలోమి పాటు తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి పలాలు అందరికీ అందుతాయి



### గడీల పాలన కాదు ప్రజా పాలన
### గ్రామసభలో ఎమ్మెల్యే వీరప్పల్లి శంకర్

**కేశంపేట జనవరి 23 ( ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పొలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోమాల్ పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైనదని ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం గడీల ప్రభుత్వం కాదని ప్రజా ప్రభుత్వం అన్నారు.రాజకీయాలు పక్కన పెట్టి గ్రామాల అభివృద్ధికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాటుపడాలని సూచించారు. గ్రామసభలలో ప్రతిపక్షాలు గ్రామాల అభివృద్ధిపై పలు సూచనలు చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే కితాభించారు. ప్రతిపక్షాలు ప్రజా అవసరాల నిమిత్తం చేస్తున్న సూచనలను తూచ తప్పకుండా కృషి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చందవద్దని సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే గతంలో పని చేసిందని ఇప్పుడు కూడా అదే విధంగా పనిచేస్తుందన్నారు. గత పాలకులు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని, పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి పక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే ప్రతిపక్షాలను కలుపుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పడంతో ఇతర పార్టీ నేతలు శభాష్ శంకరన్న అని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజారత్నం ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీ ఓ కిష్టయ్య, వ్యవసాయ అధికారిని శిరీష మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కరుణాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, కరుణాకర్ రెడ్డి, రావుల పెంటయ్య, గిరి యాదవ్, పల్లె ఆనంద్, శ్రీధర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి,సురేష్ రెడ్డి, తైదా పర్వతాలు, కోడూరు రాములు, గ్యారా సురేష్, సుందరయ్య, నరసింహులు, కిషన్ నాయక్, శ్రీనాథ్ వెంకటే, వెంకటేష్, దర్శన్, మల్లేష్ యాదవ్, భీమయ్య, నాగేశ్వర్, కృష్ణ యాదవ్, పవన్ కుమార్ రెడ్డి, రాజు, శ్రీనివాసులు వివిధ గ్రామాల చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# హైడ్రా కమిషనర్ తో చర్చలు ఫలవంతంగా జరిగాయి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.

**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి ) :** నియోజక వర్గంలోని జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములు పరికిచెరువు అంశం పైన 10 గంటల వరకు స్థానిక నాయకులు మరియు ప్రభుత్వ అధికారులతోటి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమస్యల పైన చర్చించడం జరిగింది. రంగనాథ్ మాట్లాడుతూ దేవాలయ భూములు దేవాలయ భూములు ప్రభుత్వానికి సంబంధించినవి కానీ ఏ వ్యక్తికో ఏ సంఘానికి చందనివని కావున ఏర్పాటు చేసినటువంటి దేవాలయాలు కట్టుకున్న గోడల వల్ల కొంతమంది ఆ భూములు తమకి చెందిన వాని భావించి కమర్షియల్ గా ఉపయోగించుకుంటూ లబ్ధి పొందుతున్నారని అలా లబ్ధి పొందడం అనేది చట్టరీత్యా వెంటనే అక్కడ ఏర్పాటు చేసుకున్నటువంటి హద్దులు గోడలను తీసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

అదేవిధంగా పరికిచెరువు సంబంధించి అక్కడ కబ్జాదారులు



పూచినటువంటి ఫోటోలను వీడియోలను చూసి అసలు ఆ స్థలము ప్రభుత్వాన్నిగా ప్రైవేటుదా అని రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా ఆ భూములు ప్రభుత్వానివే అని గతంలో కూడా అక్కడ కూల్చిన మని చెప్పడం, ఆ భూములు మాకు సంబంధించినయని కాగితాలను కాగితాలను తీసుకొని పరిశీలించాలని ఆదేశించడం జరిగింది. చెరువును ఎట్టి పరిస్థితుల్లో పరిరక్షించుకోవాలని అక్కడ కొత్తగా ఎటువంటి నిర్మాణాలను చేపట్టకూడదని చేపట్టితో వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. హైడ్రా ఆదేశాల ప్రకారం జూన్ 2024 తర్వాత నిర్మించి నిర్మాణాలను మాత్రమే కూల్చివేస్తారని అంతకుముందు నిర్మాణాలను కాబట్టి ఎవరైనా ప్రజలు డైరెక్ట్ గా రంగనాథ్ కంప్లైంట్ చేయాలని కోరడం జరిగింది.

# బీజేపీ ఆద్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**పరిగి, జనవరి 23 (ప్రజాజ్యోతి):**నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరిగి పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుండె పల్లి బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు రామచంద్రయ్య పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొని సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ ఈ దేశంలో జననం తప్ప మరణం లేనటువంటి జాతీయ నాయకుడు దేశభక్తుడు మరొకరు లేరని కొనియాడుతూ వారు స్థాపించినటువంటి ఆజాద్ హింద్ ఫౌజ్ అనేటువంటి సంస్థ ద్వారా దేశ భక్తులను ఎందరినో తయారుచేసి ఘనత సుభాష్ చంద్రబోస్ కు దక్కుతుందని, ఈ దేశం బానిస సంకెళ్లను బ్రిటిష్ కబంధహస్తాలనుంచి తొలగించడానికి బోస్ చేసిన పోరాట ప్రతిమను నేటి తరం వరకు అందరం గుర్తు చేసుకుని వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రతి ఒక్కరి మనసులో జాతీయ భావాన్ని రగిలించే విధంగా వారి యొక్క జయంతిని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరూ కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందదాయకం అని వారి యొక్క జీవిత చరిత్రను మనందరం చదువుకోవాలని వారి యొక్క దేశ సేవను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు రాజు, ఎస్టి మోర్చా అధ్యక్షులు రాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి రమేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు టివి నరసింహులు, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి సాయి మహరాజ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సాయికిరణ్ బూత్ అధ్యక్షులు భీమయ్య, ఎస్సీ శ్రీనివాస్, రామ్ చందర్, సీనియర్ నాయకులు ఉమా శంకర్, అరవింద్ సెట్, రవి సెట్, మొగులయ్య, వెంకటేశం, కొమ్ము ఆనందం, శివ, మిగతా బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్మా రాష్ట్ర నూతన అధ్యక్షులు శివరాత్రి యాదగిరి



**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి ):** ఇటీవల ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన జగద్గిరిగుట్ట చైతన్య విద్యానికేతన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడంతో పాటు ఫిబ్రవరి 4వ తేదీ నుంచి నిర్వహించనున్న మండల స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి ముందుగా శుభాకాంక్షలు. రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం తెరాస్మా నూతన అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి పరశురాం గౌడ్, కుత్బుల్లాపూర్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ తిరుపతిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు నర్సిరెడ్డి, వనజ, అశోక్, ఛాయా, ప్రవీణ్, కుమార్, బలవంత్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు వేగ నియంత్రణను పాటించాలి

### – ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ బోలార్డ్స్ ఏర్పాటు
### – చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం

**చేవెళ్ల జనవరి 23(ప్రజా జ్యోతి):**వాహనదారులు వేగ నియంత్రణను పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. గురువారం వాహన ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ బోలర్డ్స్ ఏర్పాటు చేశామని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. ట్రాఫిక్ పోలీసులతో కలిసి సిఐ వెంకటేశం నేషనల్ హైవే రోడ్డు ముడిమ్యాల గేటు నుంచి చిట్టెంపల్లి గేటు వరకు, శంకర్పల్లి నుంచి చేవెళ్ల వెళ్లే రోడ్డు, శంకర్పల్లి హైదరాబాద్ వెళ్లే రోడ్డుపై చేవెళ్ల నుంచి షాబాద్ వెళ్లే రోడ్డుపైన రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని యూటర్న్ల వద్ద రోడ్డు మలుపుల వద్ద విలేజ్ గేట్ల వద్ద ట్రాఫిక్ బొలర్డ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ... వాహనదారులు మూలమలుపుల వద్ద గ్రామాల స్టేజిల వద్ద వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపితే చట్టరీ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపరాదన్నారు. వాహనదారులు తమ వాహనాలకు తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్- పరిగి శాఖ ఆధ్వర్యంలో... నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**పరిగి, జనవరి 23 (ప్రజాజ్యోతి):**నేతాజీ భారత స్వాతంత్ర సమరయోధుడు, సాయుద పోరాటం ద్వారా స్వతంత్రం సాధ్యమని ఆచరణలో పెట్టినవాడు బోస్ యువతలో స్ఫూర్తిదాయకమయినా వ్యక్తి నేతాజీ అని ఏబీవీపీ-పరిగి



అధ్యక్షుడు భూపాల్ రెడ్డి అన్నారు. భారత దేశ చరిత్ర పుటల్లో కీర్తి కిరిటాల్లో నిలిచినా గొప్ప వ్యక్తులలో నేతాజీ ప్రముఖుడు స్వతంత్ర సేనాని యువత ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో సాగాలని నేతాజీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్, హాస్టల్ కన్వీనర్ సాయి విశ్వనాథ్, మహేష్, అఖిల్, నవీన్, శ్రీధర్, కార్తీక్, ప్రవీణ్ తుదితులు పాల్గొన్నారు.

# పధకాలకు వార్డు సభలో ధరఖాస్తు చేసుకోండి

### – మిస్ అయినా అప్లికేషన్లకు మున్సిపల్ ఆఫీస్ లో ప్రత్యేక కౌంటర్
### – తొమ్మిదో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుముల వెంకటేష్



**పరిగి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఈ నాలుగు పథకాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక పరిగి మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో 21 నుండి 24 వరకు వార్డు సభలు జరుగుతున్నాయని తొమ్మిదో వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుడుముల వెంకటేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఎవరు ఆందోళన చెందకుండా తమ అప్లికేషన్లను వార్డు ఆఫీసర్లకు, అలాగే ఎవరైనా మిస్ అయి ఉంటే వారి అప్లికేషన్లను మున్సిపల్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో దాఖలు చేయగలరని కుడుముల వెంకటేష్ తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):** కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాంతీయ వనరుల శిక్షణా కేంద్రం (హైదరాబాద్)తో కలిసి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం వేడుకలను సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ హరి హర కళా భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెరిటేజ్ గ్రూప్ ఆఫ్ కంపెనీల వ్యవస్థాపకుడు కేఆర్ గంగాధరన్ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే వీ మోహన్ రెడ్డి,జీహెచ్ఎంసీ ఆసరా సెంట్రల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీ నాగేశ్వరరావు, హెరిటేజ్ ఫౌండేషన్ ఆర్ఆర్టీసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర రెడ్డి పాల్గొన్నారు. ఈ ఈవెంట్ ఈ సంవత్సరం థీమ్ 'ఏజింగ్ విత్ డిగ్నిటీ: ది ఇంపార్టెన్స్ ఆఫ్ స్ట్రెంత్నింగ్ కేర్ అండ్ సపోర్ట్ సిస్టమ్స్ ఫర్ ఒల్డర్ పర్సన్స్ వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ, దృఢమైన మద్దతును పెంపొందించడం ప్రాముఖ్యతను ఈ వేడుక నొక్కి చెబుతుంది. దయా భావం, సమగ్రతతో కూడిన భవిష్యత్తును ప్రోత్సహించే లక్ష్యంతో ఈ వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో మహబూబ్ కళాశాల,ఆర్పీ రోడ్ నుంచి హరి హర కళాభవన్, ఎస్డీ రోడ్ వరకు వాకథాన్ నిర్వహించారు. ఈ వాకథాన్‌లో 70 ఏళ్లు పైబడిన 120 మంది సీనియర్ సిటిజన్స్ సహా నాలుగు వందల మంది హాజరయ్యారు.ఈ జనాభా మార్పు, చెల్లింపు చేయబడిన, చేయబడని



సంరక్షణను అధికారిక, అనధికారిక స్థాయిల్లో విస్తృత మద్దతు వ్యవస్థల అవసరాన్ని తెలియజేస్తుంది. ప్రజలు వృద్ధాప్యానికి చేరుకుంటున్న కొద్దీ, సమగ్ర ఆరోగ్య సంరక్షణ, ప్రత్యేక సేవలు, బలమైన సామాజిక మద్దతు పట్ల డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా మతి మరుపు వంటి సంక్లిష్ట పరిస్థితులతో బాధపడే వృద్ధులకు అవసరాలను తీర్చేందుకు కరుణతో కూడిన, సహజీవనానికి అనుకూలమైన, సన్నద్ధమైన వ్యవస్థను సృష్టించాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతుంది.హెరిటేజ్ ఫౌండేషన్ అనేది భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులను కవర్ చేసే వృద్ధాప్యంపై నియమించబడిన ప్రాంతీయ వనరులు, శిక్షణా కేంద్రం.ఈ ఫౌండేషన్ 1994లో ప్రారంభమైంది. ఫౌండేషన్ 1997 నుంచి వృద్ధాప్యంపై భారతీయ విధాన రూపకల్పనలో కూడా పాలుపంచుకుంది. అనేక మందికి సేవలు అందించింది. భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు వృద్ధులపై జాతీయ విధానం 1999, తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007, వృద్ధుల కోసం సహాయక పరికరాలను రూపొందించడం, కన్సల్టెంట్ వంటి వాటిని సమీక్షించడానికి ఒక కమిటీతో సహా సీనియర్ సిటిజన్‌లకు సంబంధించిన అనేక విధాన కార్యక్రమాలతో ఫౌండేషన్ కూడా పాలుపంచుకుంది. యూఎన్ఎఫ్పీఏ భారతదేశం, డబ్ల్యూహెచ్ఓ ఎస్ఈఏఆర్ తాత్కాలిక సలహాదారు, యునైటెడ్ నేషన్స్, వైట్ ఇతరులలో వృద్ధాప్యంపై హౌస్ కాన్ఫరెన్స్ లో పాల్గొంది.

# దేశభక్తికి,సాహసానికి ప్రతీక నేతాజీ సుభాష్ చంద్రబోస్.

## ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ కృష్ణప్రియ

**సుల్తానాబాద్,జనవరి 23 ( ప్రజా జ్యోతి) :** బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతి రేకంగా సాయుధ పోరాటానికి సిద్ధపడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తికి, సాహసానికి ప్రతీక అని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు, యజమాన్యం పురవీధుల గుండా నేతాజీ నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్రజలకు నేతాజీ గురించి అవగాహన కల్పించే ందుకు పబ్లిక్ ను నేతాజీ గురించి అడిగిన ప్రశ్నల కు పబ్లిక్ సరియైన సమా ధానాలు ఇచ్చి విద్యా ర్థుల్లో స్ఫూర్తిని నిం పారు.ఈ సందర్భంగా చై ర్మన్ మాటేటి సంజీవ్ కు మార్,ప్రిన్సిపల్ కృష్ణ ప్రియ మాట్లాడుతూ నేతా జీ సుభాష్ చంద్రబోస్ గురించి ప్రజలకు అవ గాహన కల్పించడం కోసం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. నేతాజీ జీవితం యువ తకు స్ఫూర్తిదాయకం అని,దేశ ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం పొందిన మహోన్నత నాయకుడు నేతాజీ సుబాష్ చంద్ర బోస్ అని,సాయుధ పోరా టం ద్వారా ఆంగ్లే యులను దేశం నుండి తరిమికొట్టొచ్చని నమ్మిన నేతాజీ సుబాష్ చంద్రబోస్ దానిని ఆచరణలో పెట్టి -ఆజాద్ హింద్ ఫౌజ్ -సైన్యాన్ని స్థాపించి స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన భూమిక పోషించారని తెలిపారు.దేశం కోసం 11 సార్లు జైలు జీవితాన్ని గడిపారని,ICS ఉద్యోగాన్ని దేశం కోసం తృణప్రాయంగా తేజించరని -మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంతరం ఇస్తాను- అంటూ దేశ యువతలో స్వాతంత్ర కాంక్షలు రగిల్చారని అన్నారు. అన్యాయాన్ని, అవినీతిని ప్రశ్నించే నైజాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని తద్వారా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకై మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ ర్యాలీలో సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు




**చొప్పదండి ,జనవరి 23 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మహనీయులు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో సుభాష్ చంద్రబోస్ త్యాగం మరువలేనిదన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత దేశం మాత్రమేనని తర్వాతనే నేను, నా కుటుంబం అనుకునే గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలవారన్నారు. దేశం కోసం చావడానికైనా సిద్ధంగా ఉండాలని, లేకుంటే దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిదన్న గొప్ప దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ , వొళ్ళల కృష్ణహరి,గుర్రం రమేష్ గౌడ్, మునీగాల సుధాకర్ గౌడ్, నేరుమట్ల మల్లేశం,తొడేటి డేవిడ్, దుస కైలాషపతి, పళూరి ప్రసాద్, చికట్ల గంగరాజు, యమ తిరుపతి,అజయ్ బాబు, కృతం పురుషోత్తం,ఆకుల సురేష్ , జహంగీర్, నెంబర్ కనకయ్య,రజాక్,గడమల్ల గంగారం,ఇరుకుల్ల సంతోష్, బండారి రాజేష్, గొల్లె సంపత్, కల్యాణపు శ్రీనివాస్, ఇసారపు అజయ్ ,తోడేటి విద్యా సాగర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిరిడి సాయి భజన మండలి సత్సంగ్ కార్యక్రమం




**చొప్పదండి జనవరి 23 ( ప్రజా జ్యోతి):** కరీంనగర్ లో రాగంపేట ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యం లో జరుగుతున్న బ్రహ్మ శ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మచే శ్రీ మహాభారత ప్రవచన జ్ఞాన యజ్ఞం కార్యక్రమం లో బాగంగా గురువారం చొప్పదండి షిర్డీసాయి భజనమండలి ఆద్వర్యంలో ఘనంగా సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయి మహిళా సేవా సమితి బృందంచే హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. నిర్వహణ కమిటి చైర్మన్ నలుమాచు మనోహర్, నలుమాచు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో షిర్డిసాయి భజనమండలి, సాయి మహిళా సేవా సమితి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దండే లింగన్న, దూస రాము, పిట్టల రఘు, పూదరి లస్మయ్య, కొక్కుల మునీందర్, బత్తుల రవి, దండే కొమురయ్య, మంచి కట్ల మల్లేశం, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, దండే లావణ్య, కటకం రమాదేవి, దూస లావణ్య, కొత్తపెల్లి విజయలక్ష్మి, దూస శారద తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



### అదనపు కలెక్టర్ వేణు

**సుల్తానాబాద్, జనవరి 23 ( ప్రజా జ్యోతి):** అర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అమలు అవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. గురువారం మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు హాజరై మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు 100% అందుతాయని సందేహాలు అవసరం లేదన్నారు. గ్రామసభల ద్వారా అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అధికారులు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి దరఖాస్తులను స్వీకరించారు. . ఇది నిరంతర ప్రక్రియ అని తైసిల్, ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన వారు దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని వీటితోపాటు మీ సేవ లో దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, వ్యవసాయ అధికారి డేవిడ్ రాజు, స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు లబ్ధిదారులు పలువురు పాల్గొన్నారు.

## ఆర్నకొండ కాంగ్రెస్ అధ్యక్షునిగా గంగారాం



**చొప్పదండి, జనవరి 23 ( ప్రజా జ్యోతి):** మండలంలోని ఆర్నకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా గడమల్ల గంగారాం ను నియమిస్తూ చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు గంగారాం కృతజ్ఞతలు తెలియజేశారు.

## గీర్వాణి పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవం.



**చొప్పదండి, జనవరి 23 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర సమరయోధుడని, గొప్ప నాయకుడని, ఆజాద్ హింద్ ఫౌజును స్థాపించాడని, మన భారతదేశ బ్రిటిష్ పరిపాలన ఉక్కు సంకెళ్ల నుండి విముక్తి పొందడం కోసం, స్వేచ్ఛ స్వతంత్రాల కోసం సమరం జరిపిన యోధులలో ముఖ్యుడని, సుభాష్ చంద్రబోస్ ను నేతాజీగా పిలవడం జరుగుతుందని వివరించారు.కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్స్ కో దూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, హైమావతి, సంజన,అనూష,విద్యార్థులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**చొప్పదండి, జనవరి 23(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం చైర్ పర్సన్ నీరజ, కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి వార్డులోనూ సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం తదితర పనులు చేపట్టుటకు నిర్ణయించారు. ప్రతి వార్డుకు మూడు లక్షల రూపాయలు నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద మంజూరైన నిధులతో కెపాసిటీ బిల్డింగ్ ఐఇసి కాంపోనెంట్స్ పనులు చేపట్టదానికి నిర్ణయించారు. కాగా అభివృద్ధి పనులకు 15 ఆర్థిక సంఘం, మున్సిపల్ సాధారణ నిధుల నుండి కేటాయించుటకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్పర్సన్ విజయలక్ష్మి, మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసం చట్టాలు

### జూనియర్ సివిల్ జడ్జ్ గణేష్




**సుల్తానాబాద్, జనవరి 23 ( ప్రజా జ్యోతి):** మహిళల రక్షణ కోసం న్యావి భాగంలో అనేక చట్టాలు చేయడం జరిగిందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ దుర్గం గణేష్ అన్నారు. గురువారం మండలంలోని గర్రెపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి రోజుల్లో అన్ని విభాగాలలో బాలికలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని . అయినప్పటికీ బాలికలు అనేక సందర్భాలలో వివక్షతలకు మరియు లైంగిక వేధింపులు ఎదుర్కుంటున్నారని, బాలికలు మహిళలల సంరక్షణ కోసం న్యాయ విభాగంలో అనేక చట్టాలు చేయడం జరిగిందని,ప్రతీ ఒక్కరు ఈ చట్టాల పైన అవగాహణ కలిగి ఉండి వివక్షతల కు గురి కాకుండా తమను తాము కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్ కౌర్ , వైస్ ప్రిన్సిపాల్ వై.కొండయ్య , సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల. శ్రీరాములు, జనరల్ సెక్రటరీ జె.రమేష్ , ప్రభుత్వ సహాయ ప్లీడరు డి. ఆంజనేయులు, న్యాయవాదులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన అల్లిపూర్ గ్రామస్తులు



**రాయికల్ జనవరి 23 (ప్రజా జ్యోతి)** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈ రోజు నేతాజీ యూత్ మరియు అల్లీపూర్ గ్రామస్తులు నిర్వహించిన కార్యక్రమంలో రాయికల్ మండల ఎమ్మార్వో మరియు అల్లిపూర్ స్పెషల్ ఆఫీసర్ ఖయ్యూం సార్ గారు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలే చంద్రశేఖర్, డాక్టర్ రాజలింగం, వేముల సతీష్, పోతు శ్రీను,నామని శేఖర్ , డాక్టర్ భూషణం, ఎంబారి వెంకటేష్, గురులింగు మఠం వినయ్, మిట్టపల్లి రాజేందర్, మిట్టపల్లి రవి, అను మల్ల రాజేందర్ మరియు నేతాజీ యూత్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా అల్లిపూర్ శివాలయం మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న డ్రైనేజీ పై స్లాబ్ నిర్మాణం గురించి కూడా వినతిపత్రం అందజేయడం జరిగింది దీనికి ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పందించి తప్పకుండా చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ఆవును చంపి తిన్న చిరుత.. కొండాపూర్ లో టెన్షన్ టెన్షన్...

### భయాందోళలో గ్రామస్తులు



**కొడిమ్యాల,జనవరి 23,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ శివారులో చిరుతపులి సంచారం కలకలం రేపుతుంది.గ్రామానికి చెందిన గుండు బాబు అనే రైతుకు సంబంధించిన ఆవును గురువారం తెల్లవారు జామున చంపితిన్నట్లు గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారు.బాధితుని సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి చిరుతపులి ఆవుని చంపితిన్నట్లు నిర్ధారించారు.కాగా చిరుత పులికి సంబంధించి ఆనవాలు వేలిముద్రలు లభించలేదని రేపటిలోగా పసిగడతామని డిఆర్ఓ ముషీర్ తెలిపారు.రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేవారు ఒంటరిగా కాకుండా జట్టుగా వెళ్లాలని,అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ధర్మ సమాజ్ పార్టీ & బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి (JAC ) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి లక్ష ఉత్తరాల పోస్టు

**జగిత్యాల జనవరి 23( ప్రజా జ్యోతి)** ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శివగారు మాట్లాడుతూ భారతదేశ సమస్తాన్ని అధిశాసన రూపంలో నడిపించే సుప్రీం పవర్ భారత రాజ్యాంగం అందరికీ తెలిసిన విషయమే అందుకని భారత గణతంత్ర దినోత్సవం - భారత రాజ్యాంగ అమలైన దినోత్సవం రిపబ్లిక్ డే రోజు జనవరి 26 న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని దాని రూపశిల్పి డా. అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్ధనా స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ లేఖను రాస్తున్నామన్నారు త్వరగా అమలు నిర్ణయాన్ని GO ద్వారా తీసుకుంటారనీ ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన సమితి సభ్యులు ముసిపట్ల లక్ష్మీనారాయణ గారు (బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి) , అరుణ్ నేత, సురేష్, తిరుపతి గంగరాజం రమేష్ కోటేష్ , వంశీ , గంగాధర్ రాజు మల్లేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి




**జగిత్యాల అర్బన్ జనవరి 23 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యసానాలకు దూరంగా ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో ఒకేషనల్ నేతాజీ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండ మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులకు మంచి పునాది ఇవ్వడంలో ఉపాధ్యాయ బృందం కృషి ఎనలేనిదని విద్యార్థులు గొప్ప ఎత్తులకు ఎదిగి ఉపాధ్యాయుల పేరును నిలబెట్టాలని సూచించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆట పాటలతో అలరించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సింగం భాస్కర్, బలరామకృష్ణ , మనాపూర్ రాజనర్సయ్య, సత్యనారాయణరావు, బి గంగాధర్, హరిఅశోక్ కుమార్, నేతాజీ జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి :** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి పూలతో నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ జననం ఉండి మరణం లేని ఏకైక వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని భారత స్వాతంత్రోద్యమంలో భారత జాతీయ సైన్యాధిపతి గా కీలక పాత్ర పోషించారని ఇలాంటి గొప్ప గొప్ప మహానుభావుల త్యాగ ఫలితం మన స్వాతంత్ర్యమని ఆ మహానుభావుడు జన్మదినం సందర్భంగా గుర్తు చేసుకుని నివాళులర్పించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, చుక్కా రాంబాబు, గండూరి రాంబాబు, కస్తాల సతీష్, వందనపు శ్రీనివాసరావు, ఇన్ స్టైల్ రాము, షేక్ సుకూర్, మాచర్ల శ్రీనివాసరావు, ఎల్వి రెడ్డి, అన్నపూర్ణ శాస్త్రి, సముద్రాలు ఉపేంద్ర, వట్టే సైదులు, చింతల నాగేశ్వరావు, చింతల అప్పారావు, గొర్రెముచ్చు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిలక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావులి తమపై ఉంచిన గురుతర బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని ఖమ్మం మార్కెట్ చైర్మన్ గా నియమితులైన ఎరగార్ల హనుమంతరావులి తెలిపారు .ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఎ బ్లాక్ అధ్యక్షుడు,లి 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్‌లి ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, డైరెక్టర్ షేక్ లతీఫ్ తదితరులు కలిశారు. చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లను తిలక్ తన నివాసంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తీసుకోవాలని చర్యలపై నాయకులు ముచ్చటించుకున్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వారి సందర్భంగా ప్రస్తావించుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావులి వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషిని కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులులితుమ్మలలి సేవలను కొనియాడారు. తమను నమ్మి బాధ్యతలు అప్పగించిన లితుమ్మల కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడిగా గోపాలరావు



**చర్ల,జనవరి 23( ప్రజాజ్యోతి) :** జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో మండలాల వారీగా జాతీయ మాల మహానాడు మండల కమిటీలు ఏర్పాటు చేసే క్రమంలో గురువారం నాడు చర్ల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల మండల జాతీయ మాల మహానాడు అధ్యక్షుడిగా తోటముల్ల గోపాలరావు, కార్యదర్శిగా చిదరగడ్డ రవిని నియమించటం జరిగింది. ఈ సందర్భంగా చర్ల మండల జాతీయ మాల మహానాడు నూతన అధ్యక్షుడు తోటమళ్ళ గోపాలరావు మాట్లాడుతూ నాకు ఇంతటి బాధ్యతలు అప్పగించిన జిల్లా కన్వీనర్ తోటమళ్ళ రమణమూర్తికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, క్షేత్రస్థాయిలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడికల లాలయ, సీనియర్ నాయకులు కొంగురు రమణారావు, మోత్కూరి ప్రభాకర్, ఎడెల్లి గణపతి, తోటమల్ల కృష్ణారావు, బోళ్ల వినోద్, కొంగూరు సత్యనారాయణ,తోట మల్ల రవి, పఠాన్ సాం బశివరావు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి మంత్రి పొంగులేటి అభినందనలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా గురువారం నూతన కార్యవర్గంతెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఈ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం అని తెలిపారు. వారికి రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టీఎన్జీవోస్ యూనియన్ కి ఉంటుందని తెలిపారు. త్వరలో ఏర్పాటు చేసే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి తప్పకుండా హాజరై ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్వల్లపు వెంకన్న , సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరి కృష్ణ కోనార్, యాకూబ్ పాషా , జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , నెల్లూరి విజయ ఖమ్మం నగర శాఖ కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్, శంకర్, నెల్లూరి రవి, పవన్, ప్రవీణ్ ముఖిత్ , మన్మదరావు, ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, కార్యదర్శి లింగమూర్తి, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు వీరయ్య , రుక్మారావు మన్మధరావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కర్మాగారంలో సెక్యూరిటీ రివ్యూ కమిటీ మీటింగ్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గురువారం ఉదయం ఖమ్మం జిల్లా కారాగారమునందు సెక్యూరిటీ రివ్యూ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి చైర్మన్ గా సునీల్ దత్ ఐపీఎస్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖమ్మం కన్వీనర్ గా ఏ శ్రీధర్, పర్యవేక్షణ అధికారి, జిల్లా కారగారం ఖమ్మం, మెంబర్ గా సుశీల్ కుమార్ సింగ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (AR), City Armed Reserve, ఖమ్మం, జిల్లా సబ్ జైళ్ళ అధికారి జి వెంకటేశ్వర్లు విచ్చేసి కారాగారం నందలి అన్ని బ్లాకులు పరిశీలించి ఖైదీలతో మాట్లాడినారు. నిరక్షరాసులైన ఖైదీలకు వారి సంతకం మరియు అక్షరమాల నేర్పించడం చూసి ప్రశంసించారు. కారగారం భద్రతకు సంబంధించి అన్ని విషయాలు పరిశీలించినారు. కారాగారం నందలి పచ్చదనం, పరిశుభ్రత బాగా ఉందని ఇలాగే కొనసాగించాలని తెలియజేశారు.

# భద్రాద్రి కవులకు జాతీయ పురస్కారం

**"తెలుగు కీర్తి " జాతీయ పురస్కార అవార్డులు"అందుకున్న లక్ష్మణ్ కుమార్, వరలక్ష్మి**

**-శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్.కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా అవార్డ్ ప్రధానం**

**మహాకవిబోయి భీమన్న సతీమణి బోయి హైమావతి కి ఉమెన్ ఐకాన్ అవార్డ్**



**చర్ల,జనవరి23( ప్రజా జ్యోతి ):**వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, అంతర్జాతీయ సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ ప్రతిభా పురస్కారాల కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో శ్రీ కౌతపూర్ణనంద్ విళాస్ కళావేదికలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కె. ప్రతాప్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో తెలుగు సంస్కృతి,తెలుగు వైభవం, సాహిత్యం కళల పరిరక్షణకు కృషి చేస్తూ,కవితలు,పాటలు,కథలు వ్రాస్తూ యువ రచయితలుగా సాహితీ కుటుంబంలో పేరు సంపాదించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇద్దరికీ ఈ అవార్డు దక్కింది, భద్రాచలం నుండి వి.వరలక్ష్మి పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్పర్సన్ మరియు చర్ల మండలలకు చెందిన ప్రవేట్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు జర్నలిస్ట్ జి. లక్ష్మణ్ కుమార్ లు "తెలుగు కీర్తి"ప్రతిభా పురస్కార అవార్డులు అందుకున్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వీరికి అవార్డు రావడం పట్ల పలువురు కళాకారులు కవులు అధికారులు ప్రశంసించారు, ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విభిన్న కళలతో పలువురిని ఆకర్షించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని మిమిక్రీ మరియు కవితలు రాస్తూ రచనలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవడం పట్ల గురు సామానులు కత్తిమండ ప్రతాప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తనకి అవార్డు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని అన్నారు, త్వరలో భద్రాచలంలో జరగబోయే కవి సమ్మేళన కార్యక్రమం లో 'లక్ష్య పెట్టా మరువబోకు లక్ష్మన్న మాట' అనే వంద పద్యాలతో ఉండే పుస్తకాన్ని ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ అవార్డులతో పాటుగా ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన శ్యామ్ సునార్కాని కి మరియు హైదరాబాద్ కు చెందిన పిట్లం కొండలరావుకి 'యువ తేజం' అవార్డు దక్కింది, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు రెండు వందల మంది వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ,వైభవంగా జరిపిన కవులను కళాకారులను శ్రీ శ్రీ కళా వేదికకుటుంబాన్ని పలువురు జిల్లా కవులు కళాకారులు వీరిని అభినందించారు. తెలుగు కీర్తి అవార్డు కార్యక్రమంలో భాగంగా మహాకవిబోయి భీమన్న సతీమణి బోయి హైమావతి కి ఉమెన్ ఐకాన్అవార్డును అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాఅధ్యక్షులు డాక్టర్ నల్లా నరసింహమూర్తి నడక ఆరోగ్యం అంశంపైరచించిన 112వ నానీల కవిత సంపుటి నడక విజేత పుస్తకాన్నిడాక్టర్కత్తిమండ ప్రతాప్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. బోయి హేమావతి కవిడాక్టర్ నల్లా నరసింహమూర్తిని ప్రశంసించారు. కార్యక్రమంలో శ్రీ శ్రీకళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి. పార్థసారధి, గోదావరిదినపత్రిక సంపాదకుడు బోళ్ల సతీష్ బాబు దూరదర్శన్ డిప్యూటీడైరెక్టర్ గుత్తికొండ కొండలరావు, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పి కొండా నరసింహారావు, రాజ మహేంద్రవరంనన్నయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తర పట్లసత్యనారాయణ, నవ మల్లీ తీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ కార్యదర్శి పెంచలయ్య శ్రీశ్రీకళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలుఈశ్వరి భూషణం, జాతీయ కమిటీ కార్యదర్శి మాకే బాలార్జునసత్యనారాయణ, శ్రీ శ్రీ కళావేదిక యువతరం కవిత వేదికఅధ్యక్షుడు గరిమెళ్ల రాజేంద్రప్రసాద్, జాతీయ మహిళా అధ్యక్షురాలుచిట్టి అనిత, జాతీయ కమిటీ ప్రతినిధి నల్లా భాగ్యలక్ష్మి, జాతీయవిందు జాతీయ కోఆర్డినేటర్ నూక సంపత్ కుమార్ పుల్లేటికుర్రు శీను బాబు పాల్గొన్నారు.

# శ్రీ సాయినాథుని మందిరాలలో ప్రత్యేక పూజలు

**అభిషేకాలు,అన్నసమారాదనకు పోటెత్తిన భక్తులు**





**అశ్వారావుపేట, జనవరి 23, ప్రజాజ్యోతి:** మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో భక్తులు బారులుతీరి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల15 నిమిషాలకు కాకడహారతి, 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు.ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకిసేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు మంగదొడ్డి మురళీ కృష్ణ, ముళ్ళపూడి సూరిబాబు, విమల శ్రీదేవి ,రమాదేవి,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి కనబడుటలేదు.

**పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రిన్సిపల్**



**మధిర ఆర్ సి ప్రజా జ్యోత :** బోనకల్లు మండలం రేపల్లె గ్రామానికి చెందిన చల్లా కృష్ణ కుమారుడు మహేశ్వరరావు (M P C ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం) కృష్ణాపురం గురుకుల కళాశాలలో చదువుతున్నారు సెలవులు ముగించుకొని గురువారం సాయంత్రం నాలుగు గంటలకి కృష్ణాపురం గురుకుల కళాశాలకు వచ్చిన అప్పటినుండి కనబడటం లేదని కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అదేవిధంగా రూరల్ పోలీసులకు ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేశారు. భయాందోళనలకు గురైన విద్యార్థి తల్లిదండ్రులు పై ఫోటోలో కనిపిస్తున్న తమ కుమారుడు ఎవరైనా చూస్తే ఈ కింది నెంబర్ కు సమాచారం అందించగలరని తల్లిదండ్రులు కోరుతున్నారు. 9912944860

# సిరిపురం హై స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డిపిఓ



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని సిరిపురం ఉన్నత పాఠశాలను జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండి పెడుతున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి కష్టపడి చదువుకొని రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి జిపిఎ సాధించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం మురళీమోహన్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులు అధైర్య పడకండి-దేవీలాల్ నాయక్



**పాల్వంచ, జనవారి 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని వారి పాలనలో ఒక్క ఇండ్లు కానీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రతి పెదవాడు కెసిఆర్ కుటుంబ పాలనలో దగపడ్డారని ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ అన్నారు,దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ప్రతి పెదవాడికి న్యాయం జరగాలని ప్రతి పెదవాడి మొఖంలో చిరు నవ్వు చూడాలని మానిఫెస్టోలో ప్రకటించడం జరిగింది అందులో భాగంగానే మన ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి పెదవాడికి న్యాయం చేయాలనీ ఉద్దేశంతో గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అనే నాలుగు పథకాలకు సంబందించిన అర్హులను ఎంపిక చేసే క్రమంలో కొంతమంది అభ్యర్థులు అన్నిరకాల అర్హతలు ఉన్న వారి పేర్లు రాలేదని దాని వలన కొంత ఇబ్బందులు ఏర్పడుతున్న పరిస్థితులు మనం చూస్తున్న%శీ% అలాంటి అర్హత కలిగిన అభ్యర్థులు మరల దరఖాస్తు చేసుకోవాలని వారి పేర్లు అధికారులు పరిగణలోకి తీసుకొని నిజమైన అర్హులకు న్యాయం జరిగే విధంగా అధికారులు చొరవ చూపాలని తెలిపారు,ఈ పథకాలకు సంబందించిన ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అభ్యర్థులు అధైర్యం పడొద్దని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతి పెదవాడికి అండగా ఉంటదని విలేకరులతో తెలిపారు.



# హెచ్ఎండీఏ మహాప్రణాళిక 2050

-మొదటిపేజీ తరువాయి

ప్లాన్‌లో పరిధిలోకి వస్తుండడంతో రకరకాల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. 2030 మాస్టర్‌ప్లాన్‌లో తప్పుల కారణంగా చాలా ప్రాంతాల్లో అభివృద్ధి అనుకున్నంత మేర సాగడం లేదు. ఎన్‌వోసీల కోసం వివిధ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. గూగుల్ మ్యాపులు, స్థానిక రెవెన్యూ మ్యాపులు, గ్రామాల మ్యాపులు, ఎన్‌జీఆర్‌ఐ, నేషనల్ రిమోట్ సెన్సింగ్‌ను తీసుకొని కొత్త సాంకేతిక విధానంతో తప్పులకు ఆస్కారం లేకుండా రూపొందించడానికి కసరత్తు చేస్తున్నారు. ఇక నుంచి ఒకటే మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా ఆయా స్థానిక సంస్థలు, ఇతర అథారిటీలు తమ ప్రణాళికలు రూపకల్పన చేయనున్నాయి.

వంద దాటనున్న జోన్లు :

విస్తరిత ప్రాంతంలో 2050 వరకు ఎలాంటి సౌకర్యాలుండాలి. రహదారుల అనుసంధానం నుంచి రెసిడెన్షియల్ జోన్లు, పారిశ్రామిక జోన్లు, అర్బన్ నోడ్లు, గ్రీన్ జోన్లు, గ్రిడ్ రోడ్లు ఎక్కడెక్కత ఎంతెంత ఉండాన్న విషయం పొందుపర్చనున్నారు. ఏడు జిల్లాలో పరిధిలో మహానగర విస్తరిత ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని 2030 అవసరాల కోసం 2008లో మాస్టర్ ప్రాన్‌ను హెచ్ఎండీఏ రూపకల్పన చేసింది. అప్పట్లో క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకోలేదు ఇప్పుడు అదే మహానగర అభివృద్ధికి ఆటంకంగా మారుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అన్ని రకాల జోన్లను పెంచనున్నారు. స్థానిక జోన్ కార్యాలయాలు పెరగనున్నాయి. ప్రస్తుతం ఆరు జోన్లను పదికిపైగా పెంచడంతోపాటు అదనపు సిబ్బందిని నియమించే అవకాశం ఉందన్నారు.

**ఆర్ఆర్ఆర్ పరిధి దాటి ప్రణాళిక :**

హైదరాబాద్ మహానగర్ ప్రణాళిక -2030లో ఏడు జిల్లాల పరిధి మాత్రమే ఉంది. కొత్త ప్రణాళికలో ప్రాంతీయ రింగు రోడ్డు దాటి విస్తరించనున్నారు.

ప్రస్తుతం 7,257 చదరవు కిలోమీటర్ల కంటే విస్తీర్ణం పెరగనుంది. కొత్తగా 4 జిల్లాలు, 32 మండలాలు హెచ్ఎండీఏలో చేరనున్నాయని వివరిస్తున్నారు. దాదాపు 13వేల చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించనున్నట్లు తెలుస్తోంది.

హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేటతో పాటు కొత్తగా నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్ పలు మండలాలను చేర్చనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 74 మండలాలు ఉండగా వాటి సంఖ్య వంద దాటనుందని ఓ అధికారి తెలిపారు.

ఈ మూడింటిపై ప్రతేక ఫోకస్ :

కొత్త మాస్టర్ ప్లాన్‌లో మూడు అంశాలు (ప్రజారవాణా, నీటివనరులు, పెట్టుబడులకు అనుగుణంగా ప్రత్యేకంగా జోన్లు)కు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్, గ్రిడ్ రోడ్లు, అంతర్గత రహదారుల అభివృద్ధి, మెట్రో సేవల విస్తరణకు ప్రాధాన్యం కల్పించనున్నారు.

జాతీయ రహదారులు, విమానాశ్రయంతో అనుసంధానం, జనాభాకు అనుగుణంగా ప్రజారవాణాను పటిష్ఠం చేసేందుకు మొబిలిటీ ప్లాన్‌లో వివిధ సూచనలు ఇవ్వనున్నారు.


పారిశ్రామిక కారిడార్లు, వర్క్ ఫోర్స్, కొత్త పరిశ్రమల స్థాపనకు కావాల్సిన మౌలిక వసతులు ఇలా ఆర్థికంగా పురోగతి సాధించడానికి కావాల్సిన అన్ని అంశాలను ప్లాన్‌లో చర్చించనున్నారు.

ఇప్పటి నుంచి వచ్చే 25ఏళ్లకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో 3600 చెరువులున్నాయి. ఇవి ఆక్రమణలకు గురికాకుండా బ్లూ అండ్ గ్రీన్ పేరుతో ప్రత్యేక ప్రణాళిక రూపుదిద్దుకుంటోంది.

# రెండు రాష్ట్రాల మధ్య మళ్లీ జగడం

**ఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీపై వివాదాలు తలెత్తుతూనే ఉన్నాయి. ప్రధానంగా కృష్ణా నది జలాల వాటాపై ఇబ్బందులు ఎక్కువగానే ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది. అయితే జల జగడంపై మరోసారి సుప్రీంకోర్టు తలుపును ఏపీ ప్రభుత్వం తట్టింది. కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. ట్రైబ్యునల్ ముందు దాఖలైన రెండు రిఫరెన్స్‌ల విచారణ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.

విభజన చట్టం ప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్‌లను ట్రైబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రైబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రైబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం



నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ... సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్స్‌లలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రైబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రైబ్యునల్ రెండు రిఫరెన్స్‌లనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్నిసుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఏపీ న్యాయవాదులు కోరారు. ఏపీ ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది

# జీహెచ్ఎంసీ విస్తరణ?




ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్?ఎంసీ) పరిధిని ఓఆర్ఆర్ వరకు విస్తరించాలని నిర్ణయించుకుంది. దీంతో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలనుకుంటుంది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై త్వరలోనే సర్కారు నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

జీహెచ్ఎంసీ విస్తరణ : ఓఆర్ఆర్ వరకు నగరాన్ని సమ్మిళిత అభివృద్ధి దిశగా నడిపించేందుకు విలీనం ద్వారా ఒకటే మెగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తొలుత భావించింది. కానీ పరిపాలన సౌలభ్యం కోసం రెండు లేదా మూడు భాగాలుగా విడగొట్టాలనే ప్రతిపాదన కూడా ఉంది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని తగిన పరిష్కారం చూపించేందుకు కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

**విలీనంతో 2 వేల చదరపు కిలోమీటర్లు**

జీహెచ్ఎంసీని మినహాయిస్తే ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ కార్పొరేషన్‌తో పోలిస్తే అభివృద్ధి విషయంలో వీటి మధ్య వ్యత్యాసం ఉంది. ఈక్రమంలో ఓఆర్ఆర్ వరకూ నగరాన్ని ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అప్పుడు జీహెచ్ఎంసీ 2 వేల చదరపు కిలోమీటర్ల వరకూ విస్తరిస్తుంది. ఇంత భారీ విస్తీర్ణం నేపథ్యంలో పరిపాలనకు సంబంధించి కొత్త సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీని నివారణకు 20 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లను విలీనం చేశాక జీహెచ్ఎంసీని రెండు అంతకంటే ఎక్కువ భాగాలుగా విడగొట్టాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఇది జరగాలంటే ఔటర్ పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ముందు జీహెచ్ఎంసీలో విలీనం చేయాలి. అందుకు గ్రేటర్ పాలకమండలి ఆమోదం తెలపాలి. అయితే ఇక్కడ అధికార పార్టీకి మెజార్టీ లేదు.

**20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు**

పైగా ఈ పాలకమండలి గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ ఉంది. మరోవైపు ఈ 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుంది. గడువు ముగిసిన స్థానిక సంస్థలకు ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. వీటికి ఎన్నికలు నిర్వహించకుండా జీహెచ్ఎంసీలో విలీనం చేయడానికి, అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం విడగొట్టడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నారు.

కమిటీ ఏర్పాటు నేపథ్యంలో ఈ మున్సిపాలిటీలకు గడువు లోపు ఎన్నికలపై న్యాయవివాదాలు సైతం తప్పుతాయని చెబుతున్నారు. ఈ కమిటీ నివేదిక ఇవ్వడానికి కనీసం సంవత్సరం పడుతుందని, ఈలోపు జీహెచ్ఎంసీ గడువు ముగుస్తుందని శివారులోని స్థానిక సంస్థల విలీనం, జీహెచ్ఎంసీ విభజన అంశాలపై స్పష్టత వస్తుందని, ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించవచ్చునేది ప్రభుత్వ వ్యూహంగా చెబుతున్నారు.

# రాజీ లేని నేతాజీ

**న్యూఢిల్లీ :** తాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యా నికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపు కుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూ ర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, “ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దు కోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిం చారు. తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని ‘పరాక్రమ్ దివస్’గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఓల్డ్ పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమై దేశ భవిష్యత్తు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రధాని మోదీ విద్యార్థులతో సమావేశమైన 3.27 నిమిషాల వీడియోను కూడా పంచుకున్నారు.ఈ సందర్భంగా, 2047 నాటికి మీ లక్ష్యం ఏమిటని ప్రధాని మోదీ విద్యార్థులను అడిగారు. దానిపై పిల్లలు దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని చెప్పారు. 2047 నాటికి మా తరం పూర్తిగా సిద్ధమవుతుందని పిల్లలు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతా యన్నారు. అక్కడికి వచ్చిన విద్యార్థినులతో సంభాషిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ ఉదయం వారు ఇంటి నుంచి ఎన్ని గంటలకు బయలుదేరి ఇక్కడికి వచ్చారని అడిగారు. లంచ్ బాక్స్ తీసుకురాలేదా అని, కార్యక్రమం తర్వాత భోజనం ఎలాగా అంటూ ప్రధాని మోదీ నవ్వుతూ పలకరించారు.ఈ రోజు ఎందుకు ప్రత్యేకమైన రోజు అని బాలికలను ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఆయన ఎక్కడ జన్మించారని ప్రధాని ఆరా తీశారు. నేతాజీ ఒడిశాలోని కటక్‌లో పుట్టారని విద్యార్థినులు తెలిపారు. ఒడిశాలోని కటక్‌లో ఓ పెద్ద ఫంక్షన్ జరుగుతోందని మోదీ స్వయంగా చెప్పారు. “తుమ్ ముఝే ఖూన్ దో, మైన్ తుమ్హే ఆజాదీ దూంగా!” “నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను”

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967